www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 07 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 221 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




## గవర్నర్‌తో సిఎం రేవంత్ భేటీ

హైదరాబాద్,నవంబర్6**(అక్షరం న్యూస్)**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజ్‌భవన్‌లో సమావేశమ య్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా గవర్నర్ వర్మకు ఆయన తెలిపారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచేలా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో సీఎం రేవంత్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీతోపాటు ఎంపీలు బలరాం నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్‌భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

- నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ
- సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే
- విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్



**హైదరాబాద్, నవంబర్6**(అక్షరంన్యూస్)
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం

➢ మిగతా 2వ పేజిలో..

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్



- భారీమెజార్టీతో రెండోసారి గెలుపు
- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన
- నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు

**న్యూయార్క్, నవంబర్6** (అక్షరంన్యూస్)
అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి. అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం

➢ మిగతా 2వ పేజిలో..

# ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, నవంబర్6** (అక్షరంన్యూస్)
అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని ఎక్స్ లో ట్వీట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్–అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ దుందుభి మోగిస్తున్నారు. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ 270 దాటేశాడు.. స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ సత్తా చాటారు. ఈ ఫలితాలపై ట్రంప్ కూడా

➢ మిగతా 2వ పేజిలో..

# ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం

- వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కెటిఆర్ ఘాటు హెచ్చరికలు




**హైదరాబాద్, నవంబర్6** (అక్షరంన్యూస్):
ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ

➢ మిగతా 2వ పేజిలో..

# హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

- బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి
- బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్, నవంబర్6** (అక్షరంన్యూస్)
బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు

➢ మిగతా 2వ పేజిలో..

# కొలువుదీరిన టిటిడి పాలకమండలి

- సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తాం
- తిరుమల పవిత్రత కాపాడడం ముందున్న లక్ష్యం
- పాలకమండలి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడి



**తిరుమల, నవంబర్6**(అక్షరంన్యూస్)
తిరుమల తిరుపతి నూతన పాలకమండలి బుధవారం కొలువు దీరింది. టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు కొందరు సభ్యులు పదవీప్రమాణం చేశారు. అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ నాయుడు మాట్లాడుతూ.. తమకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హిందూ పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుకోవడమే ప్రస్తుత టీటీడీ ధర్మకర్తల మండలి ప్రాధాన్యత అని బి.ఆర్. నాయుడు తెలియజేశారు. ప్రమాణస్వీకారం

➢ మిగతా 2వ పేజిలో..

# రాజకీయ లబ్ది కోసమే కులగణన

- ఇచ్చిన హామీలను అమలు చేయరెందుకు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఏలేటి

**హైదరాబాద్, నవంబర్6** (అక్షరంన్యూస్)
భాజపా కులగణనకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కేవలం కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసమే కులగణన చేస్తున్నారని ఆయన విమర్శించారు. దీనిపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీశారు. వాటిని నెరవేర్చకుండా కులగణన పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అది ఏమయ్యిందో ఎందుకు నిలదీయడంలేదన్నారు. 42శాతం శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్

➢ మిగతా 2వ పేజిలో..

## ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

**మొదటిపేజీ తరువాయి..** స్పందించాడు. తన జీవితంలో ఇలాంటి క్షణం ఎప్పుడూ చూడలేదని, అమెరికా ప్రజల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు. అమెరికా ప్రజలు ఇలాంటి విజయాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. అమెరికాకు పూర్వవైభవం తెస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తానని, తన గెలుపుతో అమెరికాకు మేలు జరుగుతుందన్నారు. స్వింగ్ రాష్ట్రాల్లో తాను ఊహించిన దానికంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెపుకొచ్చారు. తనకు 315కు పైగా ఎలక్టోరల్ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెనెట్‌తో పాటు కాంగ్రెస్‌లో కూడా తమకే ఆధిక్యమని ఉందన్నారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి తమకు ఇబ్బందులు లేవని, అమెరికాకు స్వర్ణయుగాన్ని తీసుకొస్తామని చెప్పారు. అసాధ్యాన్ని అమెరికా ప్రజలు సుసాధ్యం చేశారన్నారు. ఎవరైనా చట్టబద్ధంగానే దేశంలోకి రావాలని, సరిహద్దులను నిర్ణయిస్తామన్నారు. మస్క్ సహా తన విజయం కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయంలో ఎలాన్ మస్క్‌దే కీలకపాత్ర ఉందని, అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలాన్ మస్క్ అని కొనియాడారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ తనకు సరైన ఛాయిస్ అని చెప్పుకొచ్చారు.

## హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

**మొదటిపేజీ తరువాయి..** బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## కొలువుదీరిన టిటిడి పాలకమండలి

**మొదటిపేజీ తరువాయి..** అనంతరం బుధవారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన తొలిసారిగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే పాలకమండలి ముందు చాలా సవాళ్లు ఉన్నాయన్నారు. రాబోవు పాలకమండలి సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. తిరుమల పవిత్రను కాపాడే విధంగా నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. సామాన్య భక్తులకు త్వరగతిన దర్శనం కల్పించే విదంగా చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. శ్రీవాణి ట్రస్టు నుంచి నిధులు దారి మళ్ళాయని ప్రజల్లో అపోహ ఉందని.. శ్రీవాణి ట్రస్టు నిధుల మల్లింపుపై విజిలేన్స్ నివేదిక వచ్చిన అనంతరం ట్రస్టు కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలోనే బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. తిరుమలలో అన్యమత ప్రచార నిర్వహణని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని తేల్చి చెప్పారు. అన్యమత ఉద్యోగులు కొనసాగింపుపై బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సీఎం ఆదేశాలు మేరకు టీటీడీలో ఇప్పటికే ప్రక్షాళన మొదలైందని వెల్లడించారు. ఆస్పత్రుల నిర్వహణ టీటీడీకి భారంగా మారిందని చెప్పుకొచ్చారు. శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. తాను చిన్నప్పటి నుండే ప్రతి సంవత్సరం శ్రీవేంకటేశ్వర స్వామిని కాలినడకన వచ్చి దర్శించుకునేవాడినని, ప్రస్తుతం తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సేవ చేసుకునే అరుదైన అవకాశాన్ని శ్రీవారు ప్రసాదించడం పూర్వజన్మ సుకృతమన్నారు. భక్తులకు సేవ చేసేందుకు మీడియాతో సహా ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గత నెలలో బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అధికారులు సమిష్టి కృషిని కొనసాగించాలని ఆకాంక్షించారు. అంతకుముందు టీటీడీ సీనియర్ అధికారులందరితో చైర్మన్ పరిచయ సమావేశం నిర్వహించారు. టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు టీటీడీ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సమర్పించారు. తిరుమల ఆలయం, స్థానిక దేవాలయాలు, అన్నప్రసాదం, విజిలెన్స్, ఆరోగ్యం, రవాణా, ఐటి, గోశాల, ఉద్యానవనం, అటవీ శాఖ, విద్యాసంస్థలు ప్రాముఖ్యతను వివరించారు. ఆసుపత్రులు, మెడికల్, పిఆర్ వింగ్, రిసెప్షన్, కళ్యాణకట్ట, హిందూ ధార్మిక ప్రాజెక్టులు, యాత్రికుల దర్శనం, వసతి, ఇతర సౌకర్యాలను చూసుకోవడంతో పాటు తమ నిబద్ధతతో సంస్థ ఖ్యాతిని అన్ని స్థాయిలలో ముందుకు తీసుకెళ్లడంలో ఉద్యోగులు అంకితభావంతో ఉన్నారని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, డిఎల్ఓ శ్రీ వరప్రసాదరావు, సిఈ శ్రీ సత్యనారాయణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసమే కులగణన

**మొదటిపేజీ తరువాయి..** పార్టీ.. ఇప్పుడు ఎందుకు అమలుచేయడం లేదన్నారు. ప్రభుత్వం కోర్టుల పేరు మీద తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. మంత్రి పదవుల్లో ఎంతమంది బీసీలున్నారని నిలదీసారు. ప్రభుత్వానికి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలి. స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కులగణన చేపడుతున్నారా? రూ.20 వేల కోట్ల బీసీ సబ్ ఎ÷–లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలి. సమగ్ర సర్వే పేరుతో గతంలో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇటీవల రాష్ట్రానికి రాహుల్ గాంధీ వచ్చారు. ఆయనకు కులగణన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? కుల గణనపై ఓపెన్ డిబేట్‌కు ముఖ్యమంత్రి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అందులో పాల్గొనేందుకు ఎక్కడికి రమ్మంటారో ఆయన చెప్పాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. కాగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ స్కీములపై ఆధారపడుతోందని అన్నారు.

## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

**మొదటిపేజీ తరువాయి..** ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం

**మొదటిపేజీ తరువాయి..** కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళు న్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గొట్టంగాళ్లకు భయపడేవాడు ఎవడు లేడు. వీళ్ల అక్రమసంబంధం బయటపెడుతాం. అన్ని ఒక్కటే రోజు బయటపెడితే ఇవాళే దీపావళి పండుగ అయిపోతది. ఇంకా రాయదుర్గంలో 84 ఎకరాలు, ఐవీఆర్సీఎల్ కంపెనీ వ్యవహారాలు.. ఒక్కొకటిగా వీళ్ళ బట్టలు అన్ని విప్పి నగ్నంగా నిలబెట్టే బాధ్యత మా పార్టీది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

**మొదటిపేజీ తరువాయి..** చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెల్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్‌లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమొక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యం చూపారు. ఏపీ ట్రెండ్స్ ప్రకారం పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినాలలో ట్రంప్ పైచేయి సాధించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇప్పటి వరకు 24 రాష్ట్రాల్లో విజయం సాధించారు. ఇంకా 5 రాష్ట్రాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 17 రాష్ట్రాల్లో విజయం సాధించారు. డొనాల్డ్ ట్రంప్‌కు మెజారిటీ వచ్చిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల అధినేతల శుభాకాంక్షలు చెబుతున్నారు. ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలే శుభాకాంక్షలు తెలిపారు. 'అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు అభినందనలు. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి, మార్గదర్శకత్వం చేస్తాడు' అని అన్నారు.

## అందివచ్చిన కళ్యాణలక్ష్మి చెక్కులను అందించని రెవెన్యూ అధికారులు...

**- ఎమ్మెల్యే రాక కోసం ఆడబిడ్డల ఎదురు చూపులు.**

**బెల్లంపల్లి, నవంబర్ 6,** (అక్షరంన్యూస్)

బెల్లంపల్లి ఎంసిపిఐ(యు) పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ద్దాపు 15 రోజుల క్రితం కళ్యాణ లక్ష్మి చెక్కులు తాసీల్దార్ కార్యాలయంకు వచ్చాయని, ప్రతి రోజు పదుల సంఖ్యలో బాధితులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, తాసిల్దార్ పట్టించు కోకుండా ఎమ్మెల్యే ప్రోగ్రాం పెట్టి చెక్కులు ఇస్తామని చెప్పడం బాధాకరమని, గత కొన్ని నెలల నుండి ఎదురుచూస్తున్న చెక్కులు వచ్చిన తాసిల్దార్ కార్యాలయంలో పెట్టుకొని ఎమ్మెల్యే ప్రోగ్రాం కోసం వేచి చూడడం సబబు కాదని,అధికార పార్టీ జపం పాటించరాదని,వెంటనే కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## గ్రామీణులకు తపాల సేవలు, భీమా సౌకర్యాలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -06(అక్షరం న్యూస్ )

ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకం సంక్షేమ పథకాలను, తపాలా సేవలను, తపాలా బీమా, ఇండియా పోస్ట్ సేవలు వినియోగించుకొని ప్రయోజనం పొందాలని బిజెపి సిరిసిల్ల నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి పేర్కొన్నారు.బుధవారం ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో తపాల సేవల వినియోగంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. మహిళలు తపాలా బీమా రికరింగ్ డిపాజిట్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాలను తెరిచారు.ఈ కార్యక్రమం లో సిరిసిల్ల పోస్టల్ ఇన్స్పెక్టర్ జి వేణు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు (టాటా ఏఐజి) ఎం.రాజేందర్, జి శ్రీకాంత్, జి.అరుణ్, తపాల సిబ్బంది పరశు రాములు, ప్రశాంత్, హరిప్రసాద్, రాజు (ఎంఓ) పాల్గొన్నారు

## ప్రజల్లో సీఎం రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ఇలాంటి ఆరోపణలు



కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -06(అక్షరం న్యూస్ )

ప్రజల్లో సీఎం రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ఇలాంటి ఆరోపణలుచేస్తున్నారని ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు అన్నారు వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ శ్రేణుల తో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని,ఎవరు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.కావాలనే బీ ఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రజల్లో కూడా వ్యతిరేకత తేవాలనే ఆలోచన మానుకోవాలన్నారు...ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి తప్పుడు సమాచారం వలన అనేక మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలలో నష్టపోయారని,ఎద్దేవా చేశారు ప్రస్తుతం జనాభా ప్రాతిపదికన కుల గణన చేయడం వలన ఏ కులానికి ఎంత అనే దానిపై అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. కాబట్టి దీనిపై ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని సూచించారు.తదనంతరం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను టిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించకుండా ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయడం సమంజసం కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మీరు సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా వారి జీవితాలను రోడ్డుపైకి తెచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో గోపాల్ పల్లి మాజీ సర్పంచ్ జగ్గు నరేష్, మొ(రాపూర్ మాజీ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఎంపీటీసీలు గుండెలి శ్రీనివాస్,దుబ్బాక స్వేచ్ఛ రాజు ,బద్ది బాను, యారటి కర్ణాకర్, రేసు మల్లేష్ ,ఎన్ ఎస్ యు ఐ మిడి దొడ్డి భాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యారం రాజు, మామిండ్ల ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు....

## నిరాశ్రులైన బాధిత కుటుంబానికి డాక్టర్ సాబ్ చేయూత



జనగామ జిల్లా/ రఘునాథ పల్లి/(అక్షరం న్యూస్) నవంబర్ 06 : మండలంలోని గబ్బెట గ్రామంలో మంగళవారం పెండెలనరేష్ ఇల్లు షార్ట్ సర్క్యూట్తో దాదాపు రూ 5 లక్షల విలువైన వస్తువులు దగ్ధమై నిరాశ్రులైన విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న జనగామ ఆయుష్మాన్ ఆసుపత్రి ప్రొఫెసర్, తెలంగాణ మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కల్నల్ బిక్షపతి బుధవారం గబ్బెటకు చేరుకొని బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాదిత కుటుంబ సభ్యులకు రూ 5 వేల నగదు. 50 కేజీల బియ్యం అందజేసి దాతృత్వం చాటారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, మత్స్యశాఖ అధ్యక్షుడు రాంప్రసాద్, కొమురయ్య, సత్యనారాయణ, రామంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## "ఓనమాలు" నేర్పే ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ బహుకరణ

**-కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు ఉపాధ్యాయ బృందం**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 6 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఓనమాలు నేర్పే ప్రాథమిక పాఠశాలకు చేపూరి జ్యోతి - రాజు బహుకరించారు. వారి తాత గారైన కీర్తిశేషులు రాచకొండ నాగలింగం జ్ఞాపకార్థం విద్యార్థులకు త్రాగునీరు అందించే వాటర్ ప్యూరిఫైర్ ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణారెడ్డికి అందజేశారు. చేపూరి జ్యోతి-రాజుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్యూరీఫైర్ బహుకరించిన చేపూరి రాజు, ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణారెడ్డి, ఏఏపిసి ఛైర్మెన్ అసినిపర్తి శ్యామల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలం సునీతరాణి, ఎస్ఎంసి మాజీ ఛైర్మన్ కుసుంబ జనార్ధన్ ఉపాధ్యాయులు గుండి శ్రీలత, వంగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సైబర్ మోసాలపై మూడవ పట్టణ పోలీసు వారి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కు అవగాహన

సైబర్ మోసాల బారిన పడినట్లు గుర్తిస్తే వెంటనే 1930 కాల్ చేయాలి 3టౌన్ సిఐ: శివ ప్రసాద్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.06/ అక్షరం న్యూస్‌బీ పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా రెట్టింపుగా పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టడంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ సెల్ పనిచేస్తుందని, సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ శివ ప్రసాద్ పిలుపునిచ్చారు. సైబర్ మోసాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు 3వ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ ఇంటర్నెట్ టెక్నాలజీ బాగా పెరిగిపోయి ప్రతి ఒక్కరికి అందుబాటులో స్మార్ట్ మొబైల్స్ అలాగే ఇంటర్నెట్ అలాగే ఐ పాడ్స్ అందుబాటులో ఉంటున్నాయని, నగదు బదిలీలు బ్యాంకింగ్ వ్యవహారాల కోసం ప్రతి ఒక్క వినియోగదారుడు కూడా ఇంటర్నెట్ పై ఆధారపడి ప్రతిరోజు చాలా లావాదేవీలను వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్ల ద్వారా చేస్తుంటారని ,ఇటువంటి సమయంలో సీనియర్ సిటిజన్స్ కూడా సైబర్ మోసగాళ్ల బారినపడి ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఎవరు కూడా సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో ఈరోజు సీనియర్ సిటిజన్స్ కోసం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు.

ఆఫర్లు, బహుమతులు అంటూ సైబర్ మోసాలు

ఫేస్బుక్, వాట్సప్, స్కైప్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ (ఎక్స్) ఇలా అనేక సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలకు మెసేజ్ లు పంపిస్తూ, ఫోన్ చేస్తూ బహుమతులు వచ్చాయి, మంచి ఆఫర్లు ఉన్నాయి, సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ స్కీములు ఉన్నాయి, ఇన్సూరెన్స్ స్కీములు ఉన్నాయి, ప్రమాదం జరిగినదని, హాస్పటల్ లో డబ్బు కట్టాలని, ఆధార్ అప్డేట్ చేయాలని, బ్యాంక్ కు ఫోన్ నంబర్ లింక్ చేయాలి అంటూ ఇలా సామాజిక మాధ్యమాల ద్వారా లేదా మొబైల్ ద్వారా ఫోన్ గాని, ఎస్ఎంఎస్ ద్వారా లేదా బ్లూ లింకు ద్వారా సమాచారాన్ని చేరవేసి మీ వ్యక్తిగత వివరాలను అందులో నమోదు చేయమంటారు అలాగే బ్యాంక్ అకౌంట్ వివరాలు ఓటిపి వివరాలను చెప్పమంటారు ఎవరు కూడా అలాంటి సందేశాలను నమ్మి వ్యక్తిగత వివరాలను అపరిచితులకు చెప్పవద్దు అని పేర్కొన్నారు.

డ్రగ్స్ కేసులో, పాస్ ఫోర్ట్ కేసులో ఇరుక్కున్నారని తప్పుడు ఫోన్లు

మీకు ఫలానా కంపెనీ ద్వారా బహుమతి వచ్చింది ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాలి అని బురిడీ కొట్టిస్తారు, మీకు తెలిసిన వారి సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్ చేసి మెసేజ్ లు పెడుతూ హాస్పిటల్ ఖర్చులు ఉన్నాయి ప్రమాదం జరిగింది అర్జెంటుగా డబ్బులు కావాలని మోసం చేస్తారు. ఇలాంటి మెసేజ్లకు స్పందించి ఎవరు కూడా డబ్బులు పంపించవద్దు దానిలో నిజానిజాలు ముందుగా తెలుసుకోవాలి అన్నారు. మీ బ్యాంక్ అకౌంట్ లేదా ఏటీఎం లేదా క్రెడిట్ కార్డు అప్డేట్ చేయాల్సి ఉంది అని ఓటిపి వస్తుంది అని తెలిపి ఓటిపి వివరాలు తెలుసుకొని మోసాలు చేసి ఆర్థిక నష్టాలు చేస్తారు. ఆధార్ కార్డును బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం చేయాలని మోసాలకు పాల్పడతారు. మీ పిల్లలు, బంధువులు డ్రగ్స్ కేసులో, పాస్ ఫోర్ట్ కేసులో ఇరుక్కున్నారు మేము ముంబై, ఢిల్లీ పోలీసును మాట్లాడుతున్నాము అని తెలిపి వాళ్ళని కేసు నుండి కాపాడాలంటే మీరు కొంత డబ్బు చెల్లిస్తే వారిని కేసులో లేకుండా చూస్తామని భయపెట్టి డబ్బులు వసూలు చేస్తారు ఇలాంటి వాటిని అసలు నమ్మవద్దు. మీరు ఫలానా వస్తువు కొన్నందుకు మీకు బహుమతి వచ్చింది ఆ బహుమతి అమౌంట్ మీరు అకౌంట్లో క్రెడిట్ చేసుకోవాలంటే మేము పంపే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు మీ అకౌంట్లో క్రెడిట్ చేసుకోవచ్చు అని ఫోన్ ద్వారా తెలుపుతారు .అలాంటివి అసలు నమ్మవద్దు అని వివరించారు. అపరిచితులు వీడియో కాల్ చేసినప్పుడు తెలియకుండా వీడియో కాల్ అటెండ్ చేయవద్దుఅని, ఆ వీడియో కాల్ వెనకాల నగ్నంగా ఉండే స్త్రీ ఉండి మిమ్మల్ని బ్లాక్మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ మోసాల బారిన పడినట్లు గుర్తిస్తే గుర్తించిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు, %ఘఘ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% కు పిర్యాదు చేస్తే అకౌంట్ ఫ్రీజ్ చేసి మీ డబ్బు ఇప్పించే అవకాశం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 3వ పట్టణ ఎస్సై మస్తాన్ మరియు సైబర్ వారియర్ డబ్ల్యు.పిసి ప్రణతి హాజరయ్యారు.

## ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి



సిండికేట్, బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు: ధరావత్ సురేష్ నాయక్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.06/ అక్షరం న్యూస్‌బీ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో 8 న శుక్రవారం నాడు ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సేవాలాల్ సేన సమావేశంలో ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం.ఆర్పీ రేట్లు అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సిండికేట్, బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలినీ ఇల్లందు ఎక్సైజ్ ఎస్ఐ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాదు చేసినప్పటికీ ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న సిండికేట్ వ్యవస్థ బెల్టు షాపులు యధావిధిగా అలానే ఉన్నాయని, కాబట్టి వారిపై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోకపోవడం వలన సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి పిలుపునివ్వడం జరిగిందని, ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఇల్లందు పట్టణంతో పాటు టేకులపల్లి, గుండాల, పలు మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయాని, లైసెన్స్ షాపులకు అనేక ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ధనార్జనే ధ్యేయంగా ఇల్లందులో మరియు ఇతర మండల కేంద్రాలలో ప్రత్యేక గోదాం లను ఏర్పాటు చేసి, వైన్ షాపుల్లో అమ్మవలసిన మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్నారని, సిండికేట్, బెల్ట్ షాపుల యాజమాన్యం కుమ్మక్కై ఒక్కొక్క క్వాటర్, బీరు బాటిల్లపై సుమారు 50 నుండి 60 రూపాయలు అదనంగా మద్యం ప్రియులపై భారం మోపుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. మద్యాన్ని అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన, ఆదివాసి, దళిత, కూలి, కార్మిక తదితర వర్గాల ప్రజలపై అధిక భారం పడుతుంది. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న గుండాల, ఆళ్లపల్లి, టేకులపల్లి, ఇల్లందు మండలలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఇక్కడ 1/70 యాక్టు, పిసా చట్టాలు అమల్లో ఉన్నా. ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి గ్రామపంచాయతీలో, ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లాగా వెలిశాయి. నిరక్షరాశులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో మరియు మారుమూల గ్రామాలలో వీధి, వీధినా అర్ధరాత్రి సమయంలో కూడా మద్యం లభిస్తుంది. దీని వలన ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో, కుటుంబాలలో గొడవలకు దారి తీస్తున్నాయి. కావున సిండికేట్ దళారి వ్యవస్థను రద్దు చేసి, వారి ఆగడాలను అరికట్టాలని,లైసెన్స్ వైన్ షాపులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరకే మద్యాన్ని ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి వైన్స్ షాపుల్లో అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల జరగబోయే పరిణామాలకు సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ ,జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జర్పుల లాలు నాయక్ బోడ శేఖర్ స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే చొరవతో రామగుండంలో మరో 2400 మెగావాట్ల ఎన్టిపిసి మూడు యూనిట్లు ... రామగుండం నియోజకవర్గంలో అన్ని మంచి రోజులే



....... ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసిఫ్

జ్యోతి నగర్ నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ రామగుండం నియోజకవర్గంలో రోజురోజుకు కొత్త వార్తలు వినిపిస్తున్నాయనీ ఇదంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్లనే జరుగుతున్నదని ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆసిఫ పాషా అన్నారు. రామగుండం జెన్కో సింగరేణి ఆధ్వర్యంలో 800 మెగాపట్ల యూనిట్ నిర్మాణానికి ప్రభుత్వం సంసిద్ధత తెలిసిందని అన్నారు. ప్రస్తుతం ఇంటి కేసులో కూడా మరో మూడు యూనిట్లు రావడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టు రెండవ దశ కు చెందిన 800 మెగావట్ల మూడు యూనిట్లు రామగుండం బి థర్మల్ వద్ద 800 మరో యూనిట్ ఏర్పాటు కు అనుమతులు లభించడంతో రామగుండం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా అన్నారు, బుధవారం ఎన్ టి పి సి లొ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసిఫ్ పాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క తో పాటు మంత్రి శ్రీధర్ బాబు స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ల చొరవతో రామగుండం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు, ఎన్టీపీసీ కి చెందిన తెలంగాణ ప్రాజెక్ట్ 2400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిపే మూడు యూనిట్లు ఏర్పాటుకు అనుమతి లభించిందని దీనికోసం తెలంగాణ ప్రభుత్వం అనుమతులు అందజేసిందని అన్నారు అదేవిధంగా రామగుండం బి థర్మల్ వద్ద 800 మెగావాట్ల యూనిట్ 1 ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది అని అన్నారు వీటితో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు, రామగుండంను రూడా ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత అభివృద్ధితోపాటు బి కేటగిరి గా మారి కాంట్రాక్ట్ కార్మికులకు నెలసరి వేతనంలో సుమారు 6 వేల రూపాయల వరకు పెరుగుతుందని అన్నారు ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న1020 రూపాయల అలవెన్సును త్వరలోనే ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వివిధ డివిజన్ల అధ్యక్షులు భరత్ గౌడ్ వెంగళబాబు ఈదునూరి రవి కిషన్ రెడ్డి లింగమూర్తి అంజయ్య సదానందం మండల రాజేశం నర్సింహారెడ్డి సారయ్య అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు

## వీరన్న బ్రహ్మోత్సవాల నిర్వహణకు 13న వేలం పాటలు

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 06(అక్షరం న్యూస్):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో 2025 జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు వేలం పాటల తేదీలు బుధవారం ప్రకటించారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, గుమ్మడికాయలు, కోర మీసాలు, కొబ్బరి చిప్పల సేకరణ, బియ్యం, బట్టలు, పుట్నాలు పేలాలు, తలనీలాలు సేకరణ ,పార్కింగ్ చేసుకొనుట ,తడకలు, పందిల్లు వేయుట, విద్యుత్ దీపాలంకరణ లైటింగ్, వంట సామాగ్రి, రంగులు వేయుటకు ఈ నెల 13 వ తేదీన టెండర్ల కు పిలుస్తున్నారు. పూర్తి వివరాలకు: 9849053111, 9705783736, 9640045254 సంప్రదించాల్సిందిగా ఆలయ ఈవో పి. కిషన్ రావు తెలిపారు.

## అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 6(అక్షరం న్యూస్) గంగారం మండలం లోని నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం రోజు న రాత్రి గంగారం మండలం కోమట్ల గూడెం లో కామ్రేడ్ గోగ్గేల లక్ష్మన్న , ఈసం జనార్ధన్, జనగం నారాయణ, పడిదల శ్రీను, కుంజా ఎర్రన్న, గంగారం మండల కేంద్రంలో అమరుడు కామ్రేడ్ పెద్ద బూర్క వెంకటన్న సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కొత్తగూడ మండలం మాజీ ఎంపీపీ, ఇర్పా బాబురావు, పూనెం లక్ష్మీనారాయణ,పూనం రామన్న,ల స్తూపాలపై ఎర్రజెండాలు ఎగరవేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బూర్కా వెంకటయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ భారవిప్లవోద్యమంలో భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించి అమరులైనారు అని అందులో భాగమే గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో కామ్రేడ్ చంద్రపుల్లా రెడ్డి నాయకత్వాన నిర్మించిన గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం అనేకమంది విప్లవవీర కిశోరాలు ఏజెన్సీ ఆదివాసి మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై వారి చివరి శ్వాస వరకు నిస్వార్ధంగా ప్రజల కోసం పనిచేసి అమరులు అయ్యారని వారు అన్నారు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం విప్లవోద్యమంలో పురోగమిస్తూ అమరుల ఆశయ సాధనకై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఈక రవికుమార్ఈసం కాంతారావు, పెద్ద స్వామి సమ్మయ్య, నరేష్, తాళ్ల కొమిరెల్లి మల్లయ్య, జనగం వెంకన్న, మేడ సమ్మక్క గొగ్గెల లక్ష్మి గుండగాని జనార్ధన్ సమ్మక్క మధుకర్ శ్యాంసుందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం..




బి. సత్యనారయణ సిఐ. షి టీమ్స్ .
ఖమ్మం/ తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)
షి టీమ్స్ గూర్చి అవగాహన కార్యమము సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్, కోదాడ క్రాస్ రోడ్ విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యమములో బి. సత్యనారయణ సి.ఐ.. షి టీమ్స్ మాట్లాడుతూ,మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటే షి టీమ్స్ కి సమాచారమివ్వలని తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712659222ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సపాల్, షి టీం సభ్యులు చక్రధర్ రాజు, కిరణ్, 250 విద్యార్థినిలు హాజరయ్యారు.

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన... అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)
బుధవారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి నిమర్యాదపూర్వకంగా ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు.
అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం స్పోర్ట్స్ అథారిటీ పై పలు అభివృద్ధి పనుల గురించి శివసేన రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం

### స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం...

### ప్రాజెక్టు అధికారి బి.రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 6 (అక్షరంన్యూస్)
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎన్ఆర వాసవి అసోసియేషన్ యుఎస్ఏ, 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సహకారంతో నేడు మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరమును శ్రీ బి.రాహుల్ ఐఏఎస్, ప్రాజెక్టు ఆఫీసర్- ఐటిడిఎ భద్రాచలం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమం అంధత్వ నివారణ కొరకు గిరిజన ప్రాంతంలో నిర్వహించబడుట అభినందనీయమని, స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడినారు. అంధత్వ నివారణ కొరకు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ అన్ని చర్యలు చేపడుతుందని, ఈ కార్యక్రమానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా బి.రవిబాబు డిసిహెచ్ఎస్, డా. యం. రామకృష్ణ, సూరిండెంట్ ఆఫ్ భద్రాచలం ఏరియా హాస్పిటల్, శ్రీ యస్. వెంకటపుల్లయ్య, మోటార్ వెహికిల్ ఇన్స్ స్పెక్టర్ భద్రాచలం, డా. ఆర్. నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీ కె.దామోదర్రావు ఆర్.డి.వో. భద్రాచలం వారు పాల్గొని కంటి ఆపరేషన్లకు ఎంపికైన మొదటి బ్యార్ 40 మందిని పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్కు తీసుకువెళ్తున్న వాహనమును జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా డా.ఎస్.ఎల్.కాంతారావు ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం, అంధత్వ నివారణ కొరకు శ్రీజితేష్ వి.పాటిల్ జిల్లా కలెక్టర్ పూర్తి సహకారంతో ఈ కార్యక్రమమును నిర్వహించి విజయవంతం చేసినట్లు వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ శిబిరంలో 1120 మందికి పరీక్షలు నిర్వహించి, 602 మందిని 15 బ్యాచ్లుగా కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినారు. కంటి చూపు తక్కువ ఉన్న 320 మందికి కంటి అద్దాలు ఇచ్చేందుకు ఎంపిక చేశారు. మరియు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించినట్లు, అలాగే శిబిరానికి వచ్చిన అందరికీ మధుమేహం, బిపి పరీక్షలు నిర్వహించినట్లు. డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఎస్ఆర
వాసవి అసోసియేషన్ అధ్యక్షులు పందిరి శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ రమేష్ బాపనపల్లి, కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ రంగారావు వారు కార్యక్రమము విజయవంతం కావలెనని అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, లయన్.జి.రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, బి.సుబ్బరాజు, ఎస్ఎన్వి రామారావు, డా.వి.కామేశ్వరరావు, లయన్ బి. వెంకటరెడ్డి, డా. ఆర్. చైతన్య, జి.సంజీవరావు,
పుష్పగిరి కంటి ఆసుపత్రి రాజేష్, బి.రమణారెడ్డి,
గోళ్ళ భూపతిరావు, కురిచేటి శ్రీనివాస్, దేసు వెంకట సుబ్బారావు, పల్లంటి దేశప్ప, ఆరుద్ర సత్యనారాయణ, తిరుపతిరావు, డా. భాను ప్రసాద్, సిహెచ్ రామలింగేశ్వరరావు, ఉమా శంకర్ నాయుడు, డా. స్వామి, లయన్ బి.రంగారెడ్డి, మారుతి కళాళాశాల సిబ్బంది, విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించండి...



విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో
ఖమ్మం సైబర్ క్రైమ్ ఏసిపి ఫణిందర్ పిలుపు...
ఖమ్మం/తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)
ఖమ్మం : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన విశ్రాంత ఉద్యోగుల సదస్సులో ముఖ్యఅతిథిగా ఖమ్మం సైబర్ క్రైమ్ ఎ సి పి ఫణిందర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషుల బలహీనతే నేరాలకు కారణం అవుతుందని ప్రతిరోజు మనం వినియోగిస్తున్న మొబైల్ ద్వారా అనేక విషయాలు బహిర్గతం అవుతున్నాయని ఇంటర్నెట్ వినియోగం పట్ల జాగ్రత్త లేకపోతే మోసాలకు గురవుతారని అన్నారు . వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని మాస్క్ ఆధార్ వినియోగించాలని రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల విశ్రాంత ఉద్యోగులు మరింత జాగ్రత్త వహించాలని తెలిపారు . నిరుద్యోగులు చాలామంది సైబర్ బానిసలుగా మారుతున్నారని వారి ద్వారా సమాచారం తీసుకుని ఇతర దేశాల వారు దోపిడీకి సిద్ధమవుతున్నారని ముఖ్యంగా కంబోడియా వియత్నాం చైనా నేపాల్ తదితర దేశాల నుండి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు . వాట్సాప్ కాల్ మాట్లాడేటప్పుడు తగినంత జాగ్రత్త వహించాలని అదేవిధంగా బ్యాంక్ అకౌంట్ విషయంలో కొంత గోపిక పాటించాలని కుటుంబ వివరాలు పొందుపరచటంలో కొన్ని మెలకువలు పాటించాలని లేనిచో ఇబ్బందులు తప్పవని అన్నారు . వ్యక్తిగత వివరాలు ఫోటోలు
లేదా పండుగలకు పంపి ఆకర్షణీయమైన మెసేజ్లు ఇబ్బందులకు కారణం అవుతాయని అన్నారు . తెలియని నెంబర్ నుండి వచ్చిన కాల్స్ ను తీసుకోవద్దని సిమ్ కార్డులను ఎక్కడపడితే అక్కడ తీసుకోవద్దని అన్నారు. సైబర్ నేరం జరిగినప్పుడు 1930 కి వెంటనే కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ డాట్ గౌ డాట్ ఇన్ వెబ్సైట్ ద్వారా సమాచారాన్ని వెంటనే తెలిపినచో సంబంధిత కేసు పరిష్కరించడానికి వీలవుతుందని అన్నారు . ముందుగా భయాన్ని వీడి దురాశకు పోకుండా మొబైల్ ను అవసరం ఉన్నంత మేరకే వినియోగిస్తూ ఇంటర్నెట్ వినియోగాన్ని తగ్గిస్తూ అపరిచిత కాల్స్ తో జాగ్రత్త వహించడం ద్వారా కొంతవరకు సైబర్ నేరాలను అరికట్టవచ్చని అందుకు ప్రతి ఒక్కరూ మొబైల్ వినియోగం పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య. జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు , ఉపాధ్యక్షులు ఎం జనార్ధన్ , కోశాధికారి డీకే శర్మ , నాయకులు సాంబశివరావు , నగర శాఖ నాయకులు బసవరావు , రాధాకృష్ణ , కృష్ణమూర్తి , రమేష్ , ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు .

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నల్గొండ,/ అడవిదేవులపల్లి/ నవంబర్ 6 /అక్షరం టౌన్ న్యూస్:
అడవిదేవులపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయని ద్వారా మంజూరైన చెక్కులను బుధవారం నాడు పంపిణీ చేయడం జరిగింది అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి పద్మ 13500. ముది మాణిక్యం గ్రామానికి చెందిన కొమ్ము పెద్ద వెంకయ్య .60000. బంగారు కుంట తండా కు చెందిన ఆంగోతు మంజుల 14500. కొత్త నందికొండ గ్రామానికి చెందిన రమావత్ సుశీలకు 29000 రూపాయల చెక్కులనుమండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు బండి నాగేశ్వరరావు. బండి నరసింహారావు. బొడ్డుపల్లి నారాయణ. పిల్లి చిరంజీవి. బంగారు నాయక్ అన్నేబోయిన మల్లికార్జున్ సాయం సతీష్ బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని ఆర్యవైశ్యులందరూ తరలి రావాలి ...



ఖమ్మం/ వైరా నవంబర్ 6 (అక్షరంన్యూస్)
నవంబర్ 8వ తేదీ శుక్రవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని. ఆర్ బిఐ ఎదురుగా గల అరణ్య భవన్లో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రథమ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం కలదు
ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ గాటిపిసిసి అధికార ప్రతినిధి శ్రీమతి కల్వ సుజాత పదవి బాధ్యతలు స్వీకరిస్తున్నారు. కావున ఆమె పిలుపు మేరకు జిల్లాలోని ఆర్యవైశ్యులు అందరూ ఈ కార్యక్రమానికి తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖమ్మంజిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు కొనతం ఉమా శంకర్ కొనిజర్ల మండల ఆర్యవైశ్య అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మిట్టపల్లి శ్రీనివాస్ అనుముల కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.

## మద్యం తాగి బైక్ నడిపిన వ్యక్తికి జైలు శిక్ష.

నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి నవంబర్ 6 (అక్షరం న్యూస్ )
తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ వెళ్ళు దారిలో శివగంగ ఫంక్షన్ హాల్ దగ్గర తెల్కపల్లి ఎస్ఐ బి నరేష్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేయుచుండగా రాకొండ గ్రామానికి చెందిన యం.కృష్ణ అనే వ్యక్తి తన వాహనాన్ని త్రాగిన మైకంలో నడుపుతూ వస్తుండగా అట్టి వ్యక్తిని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి బుధవారం ఉదయం నాగర్ కర్నూల్ మార్నింగ్ కోర్టు జడ్జి శ్రీ రామయ్య ముందు సదరు వ్యక్తిని హాజరు పరచగా జడ్జిగారు కృష్ణకు 10 రోజుల జైలు శిక్ష మరియు 500/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. కావున మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎస్ ఐ వాహనదారులకు సూచించారు.

## తల్లాడ సొసైటీ కార్యాలయంలో విచారణ చేపట్టిన... వైరా సిఐ సాగర్



తల్లాడ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో %రూవీ% రూపే కార్డులు చోరీ...
40. లక్షల 56 వేల రూపాయలు స్వాహా చేసిన ఘటనలో..
ప్రాథమిక సహకార సంఘం సీఈఓ నాగబాబు పోలీసులకు ఫిర్యాదు ..
తల్లాడ ఎస్సై కొండలరావు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు...
ఖమ్మం/తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)
తల్లాడ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో %రూవీ% రూపే కార్డులు చోరీ.చేసి 40. లక్షల 56 వేల రూపాయలు స్వాహా చేసిన ఘటనలో ప్రాథమిక సహకార సంఘం సీఈఓ నాగబాబు ఫిర్యాదు మేరకు తల్లాడ ఎస్సై కొండలరావు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.
ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో గత ఐదు సంవత్సరాల క్రితం రైతులకు చెందిన రూపే కార్డులు చోరీ చేసి ఏటీఎం ద్వారా 40 లక్షల 56, వేల రూపాయలు డ్రా చేసిన ఇద్దరు వ్యక్తుల పై
కేసు నమోదైంది. దీంతో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో వైరా సిఐ సాగర్ విచారణ చేపట్టారు. తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన
దుగ్గిదేవర వెంకటకృష్ణారావు, బెల్లంకొండ చిన్నసైదులు అనే రైతులు సొసైటీ కార్యాలయంలో భద్రపర్చిన 740 రూపే కార్డులను 2018 సంవత్సరంలో చోరీకి పాల్పడ్డారు. రైతులకు చెందిన ఈ కార్డుల ద్వారా జిల్లాలోని వివిధ ఏటీఎంల్లో రూ.40.లక్షలు 56 వేల రూపాయలు డ్రా చేశారు. ఈ విషయమై రైతు లకు అప్పట్లోనే సెల్ ఫోన్ లకు మెసేజ్లు రావడంతో సొసైటీ సీఈఓ, డీసీఓకు ఫిర్యాదు చేశారు. ఆపై అప్పటి సీఈఓ వజ్రాల వీరారెడ్డి, సిబ్బంది దుండేటి సత్యనారాయణరెడ్డి తమకు తెలియకుండా కార్డులు తీసుకెళ్లారని మరో ఫిర్యాదు ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మంత్రుల రాజకీయ జోక్యం కారణంగా బాధ్యులపై కేసునమోదు కాలేదు. తాజాగా ఈ విషయాన్ని కొందరురైతులు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగు
లేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా విచారణకుఆదేశించారు. ఈ మేరకు డీసీఓ సూచనతో తల్లాడసీఈఓ కె. నాగబాబు వెంకటకృష్ణారావు, సైదులుపై ఫిర్యాదు చేశారు.
ఏసిపి రహమాన్ ఆదేశాల మేరకు విచారణచేపట్టిన సిఐ సాగర్ ఎస్సై కొండలరావు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రూపే కార్డులు చోరీ జరిగి 40 లక్షల రూపాయలు స్వాహా చేసిన నిందితులపై ఎలాంటి కేసులు నమోదు కాలేదని రాష్ట్ర మంత్రులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు పోలీసులు విచారణ చేపట్టి నిందితులపై కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి
### నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి -శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -06 అక్షరం న్యూస్**

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి స్పష్టం చేశారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గంగారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, శ్రీరాంపూర్ లో నిర్మాణం అవుతున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను కలెక్టర్ పరిశీలించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ఏ ఇండ్లు మిస్ కాకుండా సమగ్ర సర్వే నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల మరిన్ని సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహాలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తూ , నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం తేమ శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వివరాలు రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల పర్యటన సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాల లో ఇంకా కావాల్సిన వసతులు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటి నుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ



చదువు, ఆటలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతి రోజు కొంత నిర్దిష్ట సమయాన్ని ఇంటి వద్ద చదువు కోసం, ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం ,ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట డి.సి.ఓ.శ్రీ మాల తహసీల్దార్ వకిల్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య.



**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్ 06(అక్షరం న్యూస్ )**

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల పై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య డిమాండ్ చేశారు. బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్యా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారినా ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు.ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 300 రోజులు గడుస్తున్నా ఐదవ గ్యారంటీ యువ వికాసం పేరు మీద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు మరియు ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ అని ఇచ్చిన హామీలను విస్మరించడమే కాక పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి వెన్నెముక లాంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాలకు ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత నాలుగు సంవత్సరాలుగా దాదాపు రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే మొండి వైఖరి వీడి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ శాసనసభ్యులను, మంత్రులను రాష్ట్రంలో పర్యటించకుండా ఎక్కడికి అక్కడ అడ్డుకుంటాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకేష్, సంయుక్త కార్యదర్శులు రాహుల్, చరణ్, భాను, నవీన్, కల్యాణి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## భార్య భర్త లపై అడవి పంది దాడి...

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 5 (అక్షరం న్యూస్)**



ద్విచక్రా వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలపై అడవి పంది దాడి చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, గంగారం మండలాల అటవీ ప్రాంతంలో ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి చోటుచేసు కుంది. బాధితుల వివరాల ప్రకారం.. గంగారం మండలం వెంకన్నగుంపు గ్రామానికి చెందిన పెనుక రామయ్య, సమ్మక్క దంపతులు. అత్యవసర పనిమీద కొత్తగూడ మండలానికి వెళ్లి పని చూసుకుని తిరిగి వస్తుండగా ఒక్కసారిగా పొదలో నుండి అడవి పంది దాడి చేసింది. దంపతులు ఇద్దరు ద్విచక్ర వాహనం నుంచి కిందపడి తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతుండగా అటుగా వెళుతున్న ప్రయాణికులు వారిని వైద్య కోసం గంగారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## బాధ్యతలు స్వీకరించిన ఏఎస్ఐ స్వామి

### మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 06 అక్షరం న్యూస్:**



రామగిరి ఏఎస్ఐ గా ఈదునూరి స్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. 1989లో కానిస్టేబుల్ గా చేరి మల్లాపూర్ కాటారం కథలాపూర్ బసంత్ నగర్ కమాన్ పూర్ లలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు. అనంతరం 2014 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. అనంతరం పెద్ద పెల్లి ట్రాఫిక్ ఘట్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సమయంలో ఆయనకు ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. అనంతరం ఆయనను రామగిరి పోలీస్ స్టేషన్కు ఏఎస్ఐగా బదిలీ చేశారు. దీంతో ఆయన బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రామగిరి మండలకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఖండే పోషం, తాజా మాజీ ఎంపిటిసి కొప్పుల గణపతి, ధర్మముల వెంకటేష్, శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రాజెక్టు ఇంజనీర్ ను కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 06 అక్షరం న్యూస్:**

సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 ప్రాజెక్టుకు ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రాజెక్టు ఇంజనీర్ ఎంవిఎస్ఎ చంద్రశేఖర్ ను బుధవారం ఐఎన్టియుసి గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నాయకులంతా మర్యాదపూర్వకంగా కలిసి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డంపర్ డోజర్ సెక్షన్ల హెచ్డిలు ఎస్ఈ లు ఉపేందర్, మల్లికార్జున్, హరీష్, రవీందర్, జెఈలు రేవంత్, శ్రీనివాస్, ఉయ్యాల కుమారస్వామి, మంగయ్య, బుచ్చన్న, వెంకన్న, అంజన్న, అంజి, విజయ్, ప్రభాకర్, కిష్టయ్య, శ్యామ్సన్, స్వామి, రమేష్, శ్రీనివాస్, రఫిక్, సత్యనారాయణ, కనకయ్య, సంజీవరావు,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు..

### క్వింటాల్ కు రూ. 7521 మద్దతు ధర..సన్న వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ. 500 బోనస్. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి నవంబరు 6 అక్షరం న్యూస్**



సీసీఐ కోనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన పత్తికి క్వింటాలుకు రూ.7521 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు తెలిపారు. పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి మహాలక్ష్మి జిన్నింగ్ మిల్లులో బుధవారం సీసీఐ కోనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో, జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు...ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణా రావు గారు మాట్లాడుతూ... సీసీఐ నిబంధనల మేరకు నాణ్యమైన పత్తికి మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లో పత్తిని అమ్మి రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్, జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ ద్వారా కొనుగోళ్లు చేస్తున్నట్లు వివరించారు. పత్తి కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నాయని, ప్రతిపక్షాలు చేస్తున్న అనవసర రాద్ధాంతాన్ని రైతులు నమ్మవద్దని కోరారు. వర్షాభావం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కొంత మేర పత్తి దిగుబడి తగ్గిందన్నారు. సాన్నవరికి క్వింటాలుకు రూ.500 బోనస్.పెద్దపల్లి మండలం, నిమ్మనపల్లి- నిట్టూరు గ్రామాలలో వద్ద కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు...ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా సన్నరకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. 17 శాతానికి మించి ధాన్యంలో తేమ లేకుండా రైతులు చూసుకోవాలని చివరి గింజవరకు కోనుగోలు చేసే బాధ్యత తనదేనన్నారు. ధాన్యంలో గింజ కూడా కటింగ్ లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 41కిలోలకు ఒక్క గ్రాము కూడా అదనంగా తూకం వేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని నిర్వాహకులను హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో ఛైర్మన్లు మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కూర మల్ల రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పృథ్వీ రాజ్, పెద్దపల్లి విండో సీఈఓ మధన్ మోహన్, డైరెక్టర్లు, సీసీఐ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలు భాగంగా జిల్లా కలెక్టర్ ఇంటికి చేరుకున్న బృందాలు



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -06 అక్షరం న్యూస్**

పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.బుధవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే హౌస్ లిస్టింగ్ లో భాగంగా బృందాలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష క్యాంపు కార్యాలయానికి చేరుకున్నాయి.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇంటికి హౌస్ లిస్టింగ్ చేస్తూ స్టిక్కర్ ను బృందాలు అతికించాయిలి నవంబర్ 6 నుంచి నవంబర్ 8 వరకు మూడు రోజులపాటు ప్రతి ఎనిమిరేటర్ తన పరిధిలోని 150 ఇండ్లను చెక్ చేసుకుని స్టిక్కర్ అతికించడం జరుగుతుందని, తరువాత ప్రతిరోజు 10 ఇండ్ల చొప్పున 15 రోజులలో సర్వే పూర్తి చేయాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనకు అవసరమైన సమాచారం సేకరించి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్..

**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్ 6 (అక్షరం న్యూస్ )**




హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ను సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ బుధవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లోని పార్ట్ 2 మ్యాప్ ను మరియు మాల్ రూములను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు సిబ్బంది వివరాలు నిర్వహిస్తున్న పరిధిలోని వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి. విపిఓ వ్యవస్థను మరింత బలపరచాలి. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మించాలన్నారు. ఇసుక,జూదం, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయని వాటిని ఏవిధంగా నియంత్రించాలని అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. పెట్రోలింగ్ ను పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్, కోహెడ ఎస్సై అభిలాష్,ఏఎస్ఐలు, కానిస్టేబుల్స్, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో అరాచక పాలన అనుకున్నట్టే జరుగుతుంది



**ప్రభుత్వం కక్షపూరితంగా పాలిస్తోంది -కుల్చివేతలు ఆపకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు**

**జ్యోతి నగర్ నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని చిరువ్యాపారుల దుకణాలను, బిఆర్ఎస్ పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ కుల్చివేతలు చేస్తున్నరని కుల్చివేతలు ఆపకపోతే తగిన ముల్యం చెల్లించక తప్పదని కూల్చివేత నిలిపివేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేసారు. గోదావరిఖని మున్సిపల్ అధికారుల కుల్చివేతలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన బీఆర్ఎస్ శ్రేణులు ముట్టడించారు. బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ కూల్చివేతలు ప్రారంభించడం సరైన విధానం కాదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్పొరేషన్ కార్యాలయంలో బైఠాయించారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాలనపై నిరసన నినాదాలు చేశారు. పట్టణంలో కూల్చివేతలు నిలిపి వేయాలని కార్పొరేషన్ అధికారులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ.... చిరువ్యాపార్థులకు ఎలాంటి సమాచారం లెకుండా అకారణంగా కుల్చివేతలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే బాధితులకు న్యాయం చేసినా తర్వాతే రోడ్ల వేడల్పు చేపట్టాలని అన్నారు. గోదావరిఖని అరాచాక పాలన సాగుతోందని ఈ ప్రాంతాన్ని స్మశానం చేస్తారా అని ప్రశ్నించారు. గోదావరిఖని లో జనభా తక్కువుతుంది ఇక్కడి వారంతా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ప్రజలు బయపడే పరిస్థితి నెలకోంది. గత ఎన్నికల సమయంలో మార్పు తీసుకువస్తామని ఒక్క అవకాశం ఇవ్వాలని మాట్లాడి మీరు తీసుకువస్తున్న మార్పు ఇదేనా చిరు వ్యాపారులను అర్టీస్ట్ లను ఫేక్సీ బోర్డు వారి జీవితాలను రోడ్డు మీద పడేయాడమేనా మార్పాఅన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పిన ట్టుగా కార్పోరేషన్ అధికారులు చేస్తున్నారు అధికారులు తమ పద్ధతి మార్చుకోకపోతే ప్రజల నుండి తగిన ముల్యం చెల్లించక తప్పదన్నారు. స్థానిక చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న తరహాలో దుకణదారులకు చిరువ్యాపారుల షెడ్లు కట్టించిన తర్వాతే కుల్చివేతలు చేయాలని డిమాండ్ చేశారు. కుల్చవేతలు అపాలని లేదంటే బిఆర్ఎస్ పార్టీ ప్రజలందరితో కలసి మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చెస్తున్నారు. ఇష్టానుసారంగా కూల్చివేస్తూ ప్రజలను వ్యాపారులను ఆర్థికంగా కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కాంగ్రెస్ నాయకులు, అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ కల్వచర్ల కృష్ణవేణీ బాదె అంజలి శివకుమార్ శ్రీనివాస్ కవిత సరోజిని నాయకులు అచ్చే వేణునారాయణ దాసు మారుతి బోడ్డుపల్లి శ్రీనివాస్ తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ నూతి తిరుపతి శంకర్ సదానందం మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి దొమ్మెటీ వాసు చల్లగురుగుల మెగిళి ముద్దసాని సంధ్యా రెడ్డి ఇరుగురాళ్ల శ్రావన్‌రామరాజు వెంకన్న వెంకటస్వామి అనంద్ కొడిరామకృష్ణ అల్లం ఆయులయ్య తదితరులు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వంగురుకులాలను నిర్లక్ష్యం చేసింది-ప్రభుత్వ విప్ అడ్లూరి



**వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ గురుకుల పాఠశాలలో డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానీకి ధన్యవాదాలు తెలుపుతూ వెల్గటూర్ మండలంలోని స్థంభంపెల్లి మహాత్మా జ్యోతి బాపులే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకుల పాఠశాలలో డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి లకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో గురుకులాలను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల గురించి పట్టించుకోలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంలో వారి కాస్మొటిక్ మరియు డైట్ చార్జీలను పెంచడం జరిగిందని,అదే విధంగా పాఠశాల కు సంబంధించి కొన్ని సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని,వాటిని త్వరలోనేపరిష్కరిస్తామని,విద్యార్థులకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలనీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మురళి, సందీప్ రెడ్డి,రవి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న హుండీ ఆదాయం లెక్కింపు

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 06(అక్షరం న్యూస్):**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి హుండీ ఆదాయం బుధవారం లెక్కించారు. స్వామివారి హుండీ ఆదాయం రూ. 5,38,215 నగదు, 28 విదేశీ కరెన్సీ నోట్లు,113 గ్రాముల మిశ్రమ బంగారం, 14 కిలోల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. జులై 2 నుంచి నేటి వరకు భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల రూపంలో వచ్చిన ఆదాయంగా తెలిపారు. హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ మొత్తాన్ని కొత్తకొండ యూనియన్ బ్యాంకులో జమ చేయనున్నట్లు ఈవో తెలిపారు. ఈ లెక్కింపులో పిడిశెట్టి కనకయ్య, మంగ రామచంద్రం, శ్రీనివాస్, లక్ష్మణ్ నాయక్, పూదరి రవీందర్, మాడిశెట్టి కుమారస్వామి, శ్రీ సరస్వతి సేవా సమితి సభ్యులు, పోలీస్ కానిస్టేబుల్ వెంకన్న, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత డీఎస్పీకి 'నల్ల వజ్రం' పురస్కారం



**జ్యోతి నగర్ నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

న్యూస్తార ఆర్ట్స్ అకాడమీ ఇటీవల ఎన్టీపీసీలో నిర్వహించిన జాతీయస్థాయి కళోత్సవాలలో కోల్ బెల్ట్ కు చెందిన పలువురు విభిన్న రంగాల ప్రతిభావంతులకు 'నల్లవజ్రం' పురస్కారాలను అందచేసిన విషయం విదితమే. అనివార్య కారణాలతో ఆ రోజు కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన గోదావరిఖనికి చెందిన రిటైర్డ్ డీఎస్పీ జీదుల రవీందర్ కు నిర్వాహకులు బుధవారం గోదావరిఖని నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శాలువాతో ఆత్మీయంగా సన్మానించి 'నల్లవజ్రం' పురస్కారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఇండియన్ పీపుల్ థియేటర్ ఆర్ట్స్ ఉపాధ్యక్షులు కే.స్వామి మాట్లాడుతూ సింగరేణి కార్మికుని కుమారుడైన రవీందర్ ఎస్ఐగా ఉద్యోగంలో చేరి, డీఎస్పీగా ఎదగడం గర్వకారణమని, ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. సన్మాన గ్రహీత రవీందర్ మాట్లాడుతూ ప్రిపరేషన్ కు తగిన సౌకర్యాలులేని ఆ రోజుల్లో తాను పోలీస్ ఉద్యోగంలో చేరడానికి ఎంతో శ్రమపడ్డానని, ప్రస్తుత పరిస్థితులలో ఉన్న ఎన్నో వనరులను ఉపయోగించుకొని యువత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మేజిక్ రాజా, చంద్రపాల్, కన్నం లక్ష్మి నారాయణతోపాటు రవీందర్ సహాధ్యాయులు షబ్బీర్ అహ్మద్, కనకయ్య, రాజిరెడ్డి, రాజయ్య గౌడ్, జాన్ ఈవెన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి అభివృద్ధికి మా వంతు కృషి న్యాయవాదుల బృందం

**పుడా కమిటీకి అడ్వకేట్స్ మద్దతు విధుల బహిష్కరణకైనా సిద్ధం**

**పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులకు వినతి పత్రం సమర్పించిన పుడ సాధన సమితి సభ్యులు**

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 06 అక్షరం న్యూస్**



పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పుడా ఏర్పాటు కొరకు ఒక్కరోజు కోర్టు విధులను బహిష్కరించి మా వంతు మద్దతు తెలుపుతామని పెద్దపల్లి అసోసియేషన్ అడ్వకేట్ తెలిపారు ఈ సందర్భంగా న్యాయవాదులకు వినతి పత్రం సమర్పించారు పుడ సాధన సమితి సభ్యులు అనంతరం భారత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఏర్పడిన నాటి నుండి పెద్దపల్లికి జరుగుతున్న అన్యాయాలపై సుధీర్ఘంగా చర్చించి ఈ మధ్యన రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ జిల్లా కేంద్రమైన పెద్దపల్లి పేరున కాకుండా రామగిరి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పేరుతో జీవో ను తీసుకొని రావడం విషయంలో పెద్దపల్లి పేరును పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పుడా ఏర్పాటు కొరకు పుడ సాధన సమితి చేస్తున్న న్యాయమైన పోరాటానికి బార్ అసోసియేషన్ మద్దతునిచ్చి ఒక్క రోజు విధులను బహిష్కరించాలని తెలపడం జరుగుతుందన్నారు పుడా సమితి కోరినా వెంటనే స్పందించి కోరిన విధంగానే బార్ అసోసియేషన్ ద్వారా తీర్మానం చేసి మీ న్యాయమైన పోరాటానికి మద్దతుగా కోర్టు విధులను ఒక్క రోజు బహిష్కరిస్తామని అధ్యక్షులు లకిడి భాస్కర్ సెక్రటరీ కోటగిరి వాసు సీనియర్ న్యాయవాది ఉప్పు రాజు లైబ్రరీ సెక్రటరీ బొంకూరి సంతోష్ బాబ్జి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బర్ల రమేష్ బాబు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్ పుట్ట రవి న్యాయవాదులు బొంకూరి మమతా ఝాన్సీ దోనేటి కిష్టయ్య తదితరులు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పుడ సాధన సమితి నాయకులు బూషణ వేణి రమేష్ గౌడ్ బొంకూరి సురేందర్ సన్ని కావేటి రాజ గోపాల్ తూముల శ్రీనివాస్ బొడ్డు పల్లి రామ్మూర్తి అలువాల రాజేందర్ కల్లెపల్లి రవి తాళ్ళ పల్లి అంజయ్య గద్దల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కులగనన సర్వేకు ప్రజలందరూ సహకరించాలి.. తాసిల్దార్ ముజాహిద్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బూర్గంపాడు/నవంబర్-6/ అక్షరం న్యూస్ /**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా, బుధవారం ప్రారంభమైంది. కుల గణన సర్వే లో భాగంగా 123 బ్లాకులుగా విభజించారు. అందులో భాగంగా 120మంది ఎన్యూమిరేటర్స్,12 మంది సూపెరవైజర్లు ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు. కాగా మండల వ్యాప్తంగా జరుగుతున్న ఈ సర్వేలో మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జములా రెడ్డి లు పర్యవేక్షించారు. మండల పంచాయతీ అధికారి సునీల్, ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు వారికి సహకారం అందించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ముజాహిద్ మాట్లాడుతూ, సమగ్ర కుటుంబ సర్వే కి వచ్చిన వారికి వారు అడిగిన సమాచారాన్ని ఇచ్చి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కులగనన సర్వేలో పూర్తి స్థాయి సమాచారాన్ని ప్రజలు అందించినట్లయితే, మండలంలో సమగ్ర కుటుంబ వివరాల ద్వారా అన్ని వర్గాల కులాల పూర్తిస్థాయి సమాచారం తెలియజేయడం వలన మండలంలో ఏ వర్గం వారు ఎంతమంది ఉన్నారనేది తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీల్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో సదరం సర్టిఫికెట్ల జారీలో అవినీతికి తావు లేదు




**కొన్ని సంఘాల నేతలు డిపిఎం కంప్యూటర్ ఆపరేటర్ల పై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరం.**

**భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుదీర్**

**వికారాబాద్ జిల్లా, 06.11.24,అక్షరం న్యూస్ :**

వికారాబాద్ జిల్లాలో వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీలో డిపిఎం నర్సింహులు గారు మరియు కంప్యూటర్ ఆపరేటర్ వెంకటయ్య సంతోష్ లు అవినీతికి పాల్పడుతున్నట్లు కొందరు నేతలు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని కావాలనే కొన్ని సంఘాల నేతలు వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వికారాబాద్ జిల్లాలో సదరం సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి అవినితికీ తావు లేకుండా నిబద్దత గా పని చేస్తూన్న అధికారులపై కొన్ని సంఘాల నేతలు అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరమని వికారాబాద్ జిల్లాలో అర్హులైన వికలాంగులందరికీ సకాలంలో సదరం సర్టిఫికెట్లన పంపిణీ చేస్తూ ఎలాంటి అవినీతికి అవకాశం ఇవ్వకుండా నిజాయితీగా తమ విధులను నిర్వర్తిస్తున్న ఉద్యోగస్తులపై కొన్ని సంఘాల నేతలు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ నిబద్ధతగా పనిచేస్తున్న అధికారులను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని అదేవిధంగా ఈ యొక్క సర్టిఫికెట్లు తాండూర్ బోర్డు వారే పంపిణీ చేస్తురు వికారాబాద్ బోర్డ్ వికారాబాద్ వాళ్లే పంపిణీ చేస్తారు తక్షణమే సదరం అధికారులపై తప్పుడు ఆరోపణలు చేసిన నేతలు వెంటనే క్షమాపణ చెప్పాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం పరిగి మండల్ అధ్యక్షులు చేద్రయ్య దోమ మండల్ అధ్యక్షులు చుక్కయ్య మురహరి చారి గణేష్ బంది రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా కుమారుడి పెళ్లికి రండి...మాజీ మంత్రి కేటీఆర్ కు ఆహ్వానం పలికిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.06/అక్షరం న్యూస్**

నా కుమారుడి పెళ్లికి రండి...అంటూ మాజీ మంత్రి కేటీఆర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానం పలికిన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి . రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు. కాగా కాపు సీతాలక్ష్మి ప్రథమ పుత్రుడు జినిత్ పెళ్లి ఈనెల 10వతేదీన జాగు నర్సింహామూర్తి (లెట్ ) పద్మల కనిష్ఠ పుత్రిక ఈశ్వరితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాలకొల్లులో జరగనుంది. వీరి రిసెప్షన్ 13వతేదీ సాయంత్రం కొత్తగూడెంలో ఏర్పాటు చేశారు.



## రాష్ట్ర స్థాయి హాండ్ బాల్ పోటీల్లో గాయత్రి విద్యార్థినికి కాంస్య పతకం



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 06 అక్షరం న్యూస్**

తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2 వ తేది నుండి 4 వ తేది వరకు ఆసిఫాబాద్ లో నిర్వహించిన 38 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ - 2024 లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఆకుల అక్షిత పాల్గొని అత్యుత్తమ ఆటతీరుతో రాష్ట్ర స్థాయి లో తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తక్కువ సమయంలోనే ఎక్కువగా సాధన చేసి, తన అత్యుత్తమ ఆటతీరు కనబరిచి రాష్ట్ర స్థాయి లో తృతీయ స్థానం సాధించడం అనేది మా పాఠశాలకు, పెద్దపల్లి జిల్లాకి గర్వకారణం అనే కాంస్య పతకం సాధించిన విద్యార్థినిని పతాక సాధనలో కృషి చేసిన పిఇటి స్రవంతి లను అభినందించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ పాల్గొని అభినందించారు.

# స్టేషన్ కు వచ్చే సమస్యలను తొరగాతినా పరిష్కరించాలి

## -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 06 అక్షరం న్యూస్:** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యలను తొరగాతినా పూర్తి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు.. బుధవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది.పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి స్పందించి, వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా



సేకరించాలని మరియు బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకోవడం జరిగింది. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటెక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. స్కూల్స్, కాలేజీ, ప్రధాన కూడాళ్ళ వద్ద విశబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ నక్క ప్రసాద్ రావు, ఎస్ఐ కొట్టే ప్రసాద్ ఉన్నారు.

## దళిత ఎస్ఐ బలవణ్మరణానికి కారకులను శిక్షించాలి




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 06 అక్షరం న్యూస్**

కొత్తగూడెం జిల్లా ఆశ్వారావుపేటలో పని చేసిన దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీను బలవన్మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలని మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని న్యాయ పోరాట సంఘీభావ కమిటీ ప్రతినిధులు గురిమిల్ల రాజు డా.జిలుక శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఎస్ఐ శ్రీనును పైఅధికారి కులం పేరుతో వేధించాడని ఆరోపించారు అధికారి వేధింపులు పడలేక శ్రీను పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశానని ఇచ్చిన మరణ వాంగ్మూలం ప్రకారం సదరు అధికారిని ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు నిందితులకు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేసి వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని మృతుడి భార్యకు గ్రూప్ వన్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు సమావేశంలో పోరిక ఉదయ్ సింగ్ చక్రవర్తి ఆరేపల్లి క్రాంతి కిరణ్ మొగిలి ఎర్ర మోహన్ కృష్ణ బాధిత కుటుంబ సభ్యురాలు శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు

## నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 6 అక్షరం న్యూస్:**

వాయుపుత్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసి బాణసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు అల్లం శంకర్ మాట్లాడుతూ నల్ల మనోహర్ రెడ్డి చాలా సేవా కార్యక్రమాలను చేశారని వరద బాధితులకు కవర్ల పంపిణీ నిత్యవసర సరుకులు మరెన్నో సేవలు చేశారని ఇలాంటి మంచి మనసున్న నాయకుడిని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో ప్రసాదించాలని కోరుతూ రాబోయే కాలంలో మరెన్నో పదవులు అలంకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి జిల్లా నాయకులు సువర్ణ బిట్టు, వాయుపుత్ర ఆటో యూనియన్ అధ్యక్షులు బండారి కొమురయ్య, చిలుముల కుమార్, అల్లం శంకర్, మహమ్మద్ రఫీ, నందు, జాబేద్ అలీ, లింగయ్య, బండారి రాజయ్య, ఎండి సలీం, బండారి కొమురయ్య, స్వామి, చిలువల తిరుపతి, తాండ్ర సతీష్, నర్ర సతీష్, ఎండి చాంద్, మల్లేష్, పబ్బ సాయికిరణ్ గౌడ్,నల్ల యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి రూరల్ నవంబర్ 6 అక్షర న్యూస్**



పెద్దపల్లి మండలం, నిమ్మనపల్లి - నిట్టూరు గ్రామాలల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా సన్నరకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. 17 శాతానికి మించి ధాన్యంలో తేమ లేకుండా రైతులు చూసుకోవాలని చివరి గింజవరకు కొనుగోలు చేసే బాధ్యత తనదేనన్నారు. ధాన్యంలో గింజ కూడా కటింగ్ లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 41కిలోలకు ఒక్క గ్రాము కూడా అదనంగా తూకం వేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని నిర్వాహకులను హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో ఛైర్మన్లు మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పృథ్వీ రాజ్, పెద్దపల్లి విండో సీఈఓ మధన్ మోహన్, మార్కెట్,సింగిల్ విండో డైరెక్టర్లు, సీసీఐ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సమగ్ర సర్వే పూర్తి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 06 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే బుధవారం తో పూర్తి అయిందని ఎంపీడీవో శైలజ రాని తెలిపారు.ఇందులో భాగం గా బుధవారం వరకు 13900 కుటుంబాల సర్వేకొరకు గుర్తించి వారి ఇళ్ళకు స్టిక్కెర్స్ అతికించడం జరిగిందని అన్నారు .ఇందుకు గాను మొత్తం 106 మంది ఎన్యూమరేటర్స్ మరియు 11 మంది సూపర్ వైజర్లు పాల్గొన్నారు.ఈ నెల 9 వ తేదీ నుండి పూర్తి స్థాయి లో సర్వే నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.

## ఫోటోగ్రాఫర్లు కుటుంబ భరోసాను సద్వినియోగం చేసుకోవాలి

### తెలంగాణ ఫోటో -వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్

### చనిపోయిన ఫోటోగ్రాఫర్ కుటుంబానికి 1,60,000 రూపాయల చెక్కు అందజేత



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 06 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటో వీడియోగ్రాఫర్స్ అందరూ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ పిలుపునిచ్చారు బుధవారం రోజున స్థానిక పంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా మొదటి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరయ్యారు ఈ సందర్భంగా జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన కన్నం వెంకటకృష్ణ ఆకస్మిక మరణం చేందటంతో కుటుంబ భరోసా పథకం ద్వారా వారి కుటుంబం సభ్యులకు 1,60,000 ఒక లక్ష అరవై వేల రూపాయల చెక్కును అందించారు ప్రమాదవశాత్తు గాయపడిన ఫోటోగ్రాఫర్ వైద్య రాజేందర్ కు 10,000 రూపాయల చెక్కును అందించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ మాట్లాడుతూ కుటుంబ భరోసా పథకం నుండి నూతనంగా 100 పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు ఫోటోగ్రాఫర్ ల భార్యలకు కుటుంబ భరోసా పథకాన్ని వర్తింపచేసున్నట్లు తెలిపారు మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఫోటో వీడియోగ్రాఫర్స్ కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు ఫోటోగ్రఫీ బిజినెస్ ను అభివృద్ధి చేసుకోవడానికి మేలుకువలను వివరించారు జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు కాలపరిమితి ముగిసిన పట్టణ మండల అసోసియేషన్ ఎన్నికలు డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని అన్నారు ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కొరకు సంఘ అభివృద్ధి కొరకు పలు తీర్మాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు జిల్లా శాశ్వత సభ్యత్వాలలో మహిళా ఫోటోగ్రాఫర్లకు వికలాంగ ఫోటోగ్రాఫర్లకు 50% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు నూతనంగా నియామకమైన జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమాల కేదార్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇర్ఫాన్ జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్ న్యాయ సలహాదారులు కుడిక్యాల శ్రీధర్ జిల్లా గౌరవ సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి కుర్మ రమేష్ బాబు తూర్పాటి సత్యనారాయణ మోదుంపల్లి రామస్వామి పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారులతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలో ఎక్కువ 10 జి.పి.ఏ లు సాధించేలా కార్యాచరణ

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

### లిలిఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించిన పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -06 అక్షరం న్యూస్**

రాబోయే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అధిక సంఖ్యలో 10 జీపిఏ వచ్చేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు ఎల్.ఐ.పి అమలు, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులకు అమలు చేస్తున్న ఎల్.ఐ.పి కార్యక్రమం పకడ్బందీగా జరగాలని, విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ వారికి పాఠ్యాంశాలు సరిగ్గా అర్థమయ్యే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే సరిపోదని,రాబోయే పరీక్షలలో ఎక్కువ మంది విద్యార్థులకు 10/10 జిపిఏ వచ్చే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నా కుమారుడి పెళ్లికి రండి...

### మాజీ మంత్రి కేటీఆర్ కు ఆహ్వానం పలికిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.06/అక్షరం న్యూస్**

నా కుమారుడి పెళ్లికి రండి...అంటూ మాజీ మంత్రి కేటీఆర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానం పలికిన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి . రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు. కాగా కాపు సీతాలక్ష్మి ప్రథమ పుత్రుడు జినిత్ పెళ్లి ఈనెల 10వతేదీన జాగు నర్సింహామూర్తి (లేట్ ) పద్మల కనిష్ఠ పుత్రిక ఈశ్వరితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాలకొల్లులో జరగనుంది. వీరి రిసెప్షన్ 13వతేదీ సాయంత్రం కొత్తగూడెంలో ఏర్పాటు చేశారు.



## తెలంగాణలో అధికారం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి..



బీజేపీ సభ్యత్వ నమోదు లో యువత ముందుకు రావటం అభినందనీయం..

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ శీలం పాపరావు

ఖమ్మం/తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)

బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్ లో భాగంగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ శీలం పాపరావు మధిర లో జరుగుతున్న సభ్యత్వం నమోదు కార్యక్రమం లో పాల్గున్నారు ఈ సందర్బంగా పట్టణం లో లాడక్ బజారు ఏరియాలో, 189,190 పోలింగ్ బూత్ లల్లో సభ్యత్వలు నమోదు చేయించటం జరిగింది ఈ సందర్బంగా బీజేపీ నాయకులు డాక్టర్ శీలం పాపరావు , మాట్లాడుతు ప్రపంచంలో అతిపెద్ద

పార్టీ గా ఉన్న బీజేపీ లో సభ్యులుగా చేరటానికి ప్రజలు ముఖ్యంగా యువత ముందుకు రావటం సొంతోషం అని తెలంగాణ లో అధికారం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శీలం పాపరావు

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు, పాపట్ల రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, దేవరకొండ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు,

గడ్డం శ్రీహరిలి ప్రధానకార్యదర్శి, పగడాల నాగేంద్రబాబు, ఖమ్మం టౌన్ ప్రధాన కార్యదర్శి, గడిలా నరేష్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు,

## బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్ భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించేందుకు దోహదం...



తెలంగాణ పక్షుల పాకెట్ గైడ్ ను ఆవిష్కరించినఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఖమ్మం/తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)

తెలంగాణ లోని పక్షుల గురించి భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ (%ఎదీూ%) సభ్యులచే అనుసంధానం చేయబడిన "బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్ ఉపయోగపడుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం ప్రజా భవన్ లో హైదరాబాద్ బర్డింగ్ పాల్స్(%ఎదీూ%) సభ్యులచే అనుసంధానం చేయబడిన "బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్ ను డిప్యూటీ సిఎం ఆవిష్కరించారు. ఈ పుస్తకము యొక్క అవసరాన్ని హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ (%ఎదీూ%) కోర్ కమిటీ సభ్యులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్బంగా హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ (%ఎదీూ%) సభ్యులు"బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్ ను రూపొందించడానికి వారు చేసిన కృషిని, వారి అవగాహన కార్యక్రమాలను ఉపముఖ్యమంత్రి అభినందించారు. ఈ పుస్తకం తెలంగాణ పక్షుల ఆహారం, వలసలు మరియు పరిరక్షణ స్థితి గురించి తెలుసుకోవటానికి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని చెప్పారు. ఈ పుస్తకం విద్యార్థులు, ప్రకృతి ఔత్సాహికులు, విభిన్న ప్రేక్షకులను ప్రత్యేక జీవ వైవిధ్యంతో కూడుకొన్న తెలంగాణ ప్రకృతితో మమేకం కావటానికి ప్రోత్సహిస్తుంది. మొత్తం 252 ముఖ్యమైన పక్షి జాతులను కలిగి ఉన్న ఈ పాకెట్ గైడ్ తెలంగాణ వ్యాప్తంగా వున్న ప్రభుత్వ పాఠశాలల మరియు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా అందించబడుతుందని వివరించారు.

పట్టణ సరస్సుల హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ పరిరక్షణకు కృషి చేసిన మాజీ డిజిపి శ్రీమతి తేజ్ దీప్ కౌర్ మీనన్ గారు,పక్షుల పరిశీలనను ప్రోత్సహించడంలో యొక్క ప్రత్యేక పాత్రను కొనియాడుతూ ఈ బృందం ఇతర రాష్ట్రాలకు ఒక ఆదర్శంగా నిలిచింది అని తెలిపారు. ఈ బృందం ఇప్పటివరకు నిర్వహించిన 490ం ఉచిత బర్డ్ వాక్ ల ద్వారా పర్యావరణ పరిరక్షణపై పౌరులకు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వారు చేస్తున్న కృషిని ఆమె ప్రశంసించారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి...



ఖమ్మం/ వైరా నవంబర్ 6 (అక్షరంన్యూస్)

పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కార నిమిత్తం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వైరా డివిజన్ సభ్యులు వైరా ఖజానాధికారి ప్రసన్న కుమార్ వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన జిల్లా కార్యదర్శి నెల్లూరు వీరబాబు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పెండింగ్ లో ఉన్న 3 డిఏలు ఇస్తామని 6 నెలల లోపు %ూ=జ% అమలు చేస్తామని, సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలు గడిచినను ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా కంటి తుడుపు చర్యగా కేవలం ఒక్క డియేనీ మాత్రమే విడుదల చేయడానికి నిరసిస్తూ వినతి పత్రం అందజేయడం జరిగుతోందని భవిష్యత్తులో అయినా పెన్షనర్లకి

ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏడు నూతల రవికుమార్ కె వెంకటేశ్వరరావు ఎన్ ఎస్ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మందిరంలో నేల పడి పూజ...



ఖమ్మం/ వైరా నవంబర్ 6 (అక్షరంన్యూస్)

వైరా పట్టణంలోని గణేష్ నగర్ లో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక మందిరంలో కార్తీక

బుధవారం పురస్కరించుకుని వినయక స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములుచే నేల పడిపూజను నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు అర్చకులు రాము నేల పడిపూజను నిర్వహించి అయ్యప్ప స్వాములకు పూలదండలతో ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య సెక్రెటరీ మాదినేని లక్ష్మణరావు కోశాధికారి రంగా సత్యనారాయణ స్వామి మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలన..



తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 6( అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ : మద్దులపల్లి మార్కెట్ , నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.లి

## వేగంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియ..



స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి,మూడు

జర్నలిస్టు సంఘాల ఉమ్మడి సమావేశం తీర్మాణం

ఖమ్మం/తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు

ఇళ్ళ స్థలాలు దక్కే పక్రియను మరింత వేగవంతం చేయాలని బుధవారం ఖమ్మం నగరంలో జెడ్పి అతిధిగ్రహంలోజరిగిన స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటీ ,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త సమావేశం నిర్ణయించింది .జర్నలిస్ట్ సోసైటీ చైర్మన్ కనకం సైదులు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎప్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు పల్లా కోండల్ రావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా సోసైటీ ద్వారా వీలైనంత తొందరగా అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వడం గురించి,ప్రభుత్వం కేటాయించిన స్థలాన్నికి నగదు జమ అంశంపై చర్చించారు.వీలైనంత త్వరగా అర్హులైన వారికి సభ్యత్వాలను చెల్లించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది సొసైటి పాలకవర్గం,మూడు జర్నలిస్టు సంఘాలు ఉమ్మడి గా ,ఐక్యంగా కలిసి పనిచేసి జర్నలిస్టుల అకాంక్షను వీలైనంత తొందరగా నేరవేర్చేందుకు క్రీయాశీలంగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్బంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడ్తూ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందడమే లక్ష్యంగా మూడు యూనియన్లు సోసైటీకి వెన్నుదన్నుగా నిలబడటం అభినందనీయమని పేర్కోన్నారు ,మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు సొసైటి వెనక నిలబడటం సొసైటికి కొండంత బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సోసైటి డైరెక్టర్లతో పాటు టియుడబ్ల్యుజె (ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,టియుడబ్ల్యుజె(టిజెఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సొసైటి సభ్యులు పాల్గొన్నారు .

## ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర సర్వే.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..



స్థానిక 53వ డివిజన్ ద్వారకానగర్ లో సమగ్ర

ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)

ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని 53వ డివిజన్ ద్వారకానగర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర సర్వే కోసం జిల్లాలో 2011 జనాభా ప్రకారం ముందస్తుగా ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ చొప్పున మొత్తం 3300 పైగా ఎన్యూమరేషన్ బ్లాకులు కేటాయించుకున్నామని, మొదటి రెండు రోజులు హౌస్ లిస్టింగ్ చేసి ఇండ్ల జాబితా ఫైనల్ చేస్తామని, అవసరమైతే అదనపు ఎన్యూమరేషన్ బ్లాక్ క్రియేట్ చేయడం జరుగుతుందని అన్నారు.

భవిష్యత్తులో ప్రజల కోసం ప్రణాళికల రూపకల్పన కోసం అంకెలు చాలా అవసరమని, ఇందు కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసిన తరువాత స్టిక్కర్ వేయని ఇండ్లను గుర్తించి వాటికి గల కారణాలను తెలుసుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రస్తుతం అందుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు గాని, భవిష్యత్తులో అమలు చేసే పథకాలకు ఎటువంటి సంబంధం లేదని, సర్వే వల్ల పథకాలు ప్రజలు కోల్పోతారని కొంతమంది అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఒక పూట పాఠశాలలను నడిపి మధ్యాహ్నా భోజన అనంతరం సర్వేలో పాల్గొంటారని తెలిపారు. మొదటి దశలో వివరాల సేకరణ మాత్రమే ఉంటుందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వాలంటరి ప్రక్రియ మాత్రమేనని, ప్రజలను బలవంతం చేసి సమాచారం సేకరించడం ఉండదని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా డెయిరీలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పాల ఉత్పత్తిని పెంచేలా, డిసెంబర్ నాటికి 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు..

మధిర నియోజకవర్గ అన్ని మండల కేంద్రాల్లో బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటు

మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు..మహిళా శక్తి యూనిట్లు లాభసాటిగా నడిచేలా అవసరమైన సహకారం అందజేయాలి..

ఇందిరా డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాలు, క్రొత్త యూనిట్లు ఏర్పాటు, మహిళా సంఘాల గ్రేడింగ్ తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 6( అక్షరంన్యూస్)

మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న ఇందిరా మహిళా డెయిరీలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు, క్రొత్త యూనిట్ ల ఏర్పాటు, మహిళా సంఘాల గ్రేడింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా డెయిరీలో కల్పించాల్సిన మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలని అన్నారు. మండలంలో ఏ గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలో ముందుగా నిర్ధారించాలని, పాల ఉత్పత్తి అధికంగా ఉంటూ, అందుబాటులో ప్రభుత్వ భూమి ఉన్న గ్రామాలలో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాల సేకరణ కేంద్రాలకు అవసరమైన కియాస్కులు ఏపిఎం ల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ అవసరమైన మిల్క్ గ్రేడర్, సెగ్రిగేటర్, క్యాన్ లు, రిఫ్రాక్టోమీటర్ మొదలగు పరికరాలను ఏపిఎం సేకరించి పాల సేకరణ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పాల సేకరణ కేంద్రాల నుంచి మండల కేంద్రంలోని బి.ఎం.సి. పాయింట్ వద్దకు పాలు తరలించే రూట్స్, వాహనాల క్రమబద్ధీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు.

మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఏర్పాటు చేయు బి.ఎం.సి. పాయింట్ లకు గ్రామాల నుంచి ఇక్కడికి పాలు తరలించేలా రూట్ ర్యాషనలైజేషన్ చేయాలని అన్నారు. నియోజకవర్గ మండల కేంద్రాల్లో ఎర్రుపాలెం మాదిరి బి.ఎం.సి. యూనిట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్డీఏ డిపిఎంలు, ఏపీఎం లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ భవన్ లో గవర్నర్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)

సీఎంతో పాటు గవర్నర్ తో భేటీ అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, గుత్తా అమిత్ రెడ్డి.రాష్ట్రంలో ఇవాళ్టి నుంచి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులసర్వే తీరును గవర్నర్ కు వివరించిన సీఎం.ఈ ప్రక్రియకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలను గవర్నర్ కు వివరించిన సీఎం.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులసర్వే విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలవనుందని తెలిపిన సీఎం, ఇతర నేతలు.2025 చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరిన సీఎం.ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు



వివాహానికి గవర్నర్ ను ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి .

ఓఓఓఓ

## సంగన్న పటేల్ మృతి పార్టీ కీ తీరని లోటు



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 6 అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేధపల్లి గ్రామ బి ఆర్ యస్ పార్టీ నాయకుడు సంగన్న పటేల్ అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానిక యం ఎల్ ఏ మాణిక్ రావ్ ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంస్ శివకుమార్ సార్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మాజీ టెంపుల్ చైర్మన్ నరసింహాగౌడ్ మాజీ సర్పంచ్ ప్రభు పటేల్. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ మనో దైర్యన్ని చెప్తూ. అన్ని వేళల కుటుంబం కోసం సహాయ సహకారాలను అందిస్తామని. సంగన్న పటేల్ మృతి పార్టీ కీ తీరని లోటు అని మంచి నాయకుడిని పార్టీ కోల్పోయిందని అన్నారు.

## ఝరాసంగం ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించిన శాసన సభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 6 అక్షరం న్యూస్

ఝరసంఘం గ్రామం లో గల ప్రభుత్వ ఆసుపత్రి ని అకస్మాత్తుగా సందర్శించిన శాసన సభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

ఆసుపత్రిలో గల రిజిస్టర్ ని తనిఖీ చేసి సిబ్బంది అటెండ్స్ తనిఖీ చేశారు ,డాక్టర్ ని పిలిచి ఆసుపత్రిలో రోగుల సంఖ్య చేస్తున్న ట్రీట్మెంట్స్ మరియు మెడిసిన్ సప్లై గురించి అడిగి తెలుసుకున్నారు రోగులకు ఎలాంటి అసవ్యకార్యన్ని కలిగించకుండా , వారిని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు ,సిబ్బంది విధుల్లో క్రమం తప్పకుండ ఉండాలని ఆదేశించారు

వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా,మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్, బి అర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 6 -అక్షరం న్యూస్

ఝరాసంగం మండల చిలేపల్లి గ్రామంలోప్రాథమికోన్నత పాఠశాల చిలేపల్లీ విద్యార్థులకు ఇదే పాఠశాలలో పనిచేసి బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లిన వై.అమృత్ 30 మంది విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.అమృత్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని,, అందువల్ల ప్రభుత్వ బడిలోనే చదువుకోవాలని అన్నారు.. తాను గతంలో కుడా విద్యార్థులకు నోట్స్ బుక్స్ మరియు ఇతర సామగ్రి ఇచ్చినట్లు తెలిపారు. అందరూ సామాజిక బాధ్యతగా ఎంతో కొంత విద్యార్థులకు ఇస్తే వారికి కొంతైనా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు ..ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాటశాల చైర్మన్ మనెమ్మ ప్రధానోపాధ్యాయులు సుమలత ,రవి తదితరులు పాల్గొన్నారు

## మహేంద్ర అండ్ మహేంద్ర లో ఉద్యోగ మేళా



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 6 / అక్షరం న్యూస్

జహీరాబాద్ ఎంపీడీఓ కార్యాలయం లో ఈ నెల 7న ఇంటర్వ్యూలకు హాజరు కావాలి అని

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర పరిశ్రమలో ఉద్యోగుల కోసం ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుంది. 18 నుండి 25 వయస్సు గల యువతి యువకులు 10 తరగతి ఇంటర్, ఐ టి ఐ చేసిన యువతి యువకులు ఇట్టి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి పేర్కొన్నారు.

## 1.87 కోట్ల విలువ గంజాయి దహనం



భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ పరిధిలో 750 కేజీల గంజాయి దగ్ధం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం /6 నవంబర్ /అక్షరం న్యూస్:1.87 కోట్ల విలువ చేసే 750 కిలోల గంజాయిని బుధవారం దాహనం చేశారు.భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 34 కేసుల్లో పట్టుబ డిన గంజాయిని ఏ డబ్ల్యు ఎం కన్సల్టింగ్ లిమిటెడ్ తల్లేడ మండలం గోపాల్‌పేట్ గ్రామంలో ప్రభుత్వ అనుమతి పొందిన దహన కేంద్రాంలో గంజాయిని దగ్ధం చేయించారు. గంజాయి దహనానికి ఖమ్మం జిల్లా డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాలిచ్చారు. గంజాయిని దహనం చేసే సమయంలో ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జనాయ్య, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీషా ఉన్నారు. గంజాయిని దగ్ధం చేయించిన సిబ్బందిని ఖమ్మం జి ల్లా ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## సమగ్ర సర్వే ఈ నెల 9కి వాయిదా



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -06(అక్షరం న్యూస్ )

కులగణనకు అటంకాలు ఎదురవుతున్నాయి. టీచర్లను ఎన్యూమరేటర్లుగా నియమించడంలో జాప్యం జరగడంతో సమగ్ర సర్వే ఈ నెల 9కి వాయిదా పడింది అందరూ ఆరు నుంచే ఇంటింటా సర్వే ప్రారంభం అవుతుందని భావించారు. కానీ సమగ్ర సర్వే చేసే టీచర్లను ఎన్యూమరేటర్ లుగా నియమించడంలో జాప్యం కావడంతో సమగ్ర సర్వే 9 నుంచి చేపడుతున్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ, మున్సిపల్ సిబ్బంది, ఉద్యోగులు అధికారులు ఇంటింటా స్టిక్కరింగ్ వేసి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో తెల్చే పనిలో నిమగ్నమయ్యారు. ఒక్క ఇంట్లో తండ్రి, పెళ్ళి అయిన ఇద్దరు కొడుకులు ఉంటే మూడు కుటుంబాలుగా మూడు స్టిక్కర్లు వేస్తున్నారు.

పెరిగిన కుటుంబాలు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2011జనాభా లెక్కల ప్రకారం 1.38,992కుటుంబాలు ఉన్నాయి తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం చెపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో. 1.90 లక్షలు గుర్తించారు దీని ప్రకారం జిల్లాలో 51వేల వరకు కుటుంబాల పెరుగుదల కనిపించునుంది

తొలి సారి బీసీ గణన

కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సారిగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో బీ సి గణన జరుగుతుంది. గత ప్రభుత్వం 2014లో నిర్వహించిన సమగ్ర కుటుంబం సర్వేలే 1.77లక్షల కుటుంబాలు సర్వే చేయగా దీనిలో ఎస్సీ లు 1.13,870 జనాభా. ఎస్టీ లు 26347జనాభా,బీసీ లు 3.56,977మంది, మైనార్టీ లు27,349మంది, ఓసి లు 71,116 ఉన్నట్లు గుర్తించారు. జిల్లాలో 150కుటుంబాలకుఒక ఎన్యూమరేటర్ వివరాలు సేకరించే 1380 మంది నీ నియమించారు. 140బ్లాక్ ల గా విభజించిసూపర్ వైజర్లను నియమించారు.ఈ సారి ప్రధానంగా బీ సి గణన పై ప్రధాన దృష్టి సారించి నట్లు తెలుస్తుంది. వీటి ఆధారంగా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రక్రియ కూడా చేపట్టనున్నారు

సర్వే కు సహకరించాలి

ఇంటింటా సమగ్ర సర్వే కు ప్రతి ఒక్కరు సహకరించాలని ముస్తాబాద్ ఎంపీడీఓ బీరయ్య తెలిపారు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ నెల 9వ తారీకు నుండి సర్వే ప్రారంభం అవుతుందని ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

## ముస్తాబాద్ ప్యాక్స్ చైర్మన్‌పై అవిశ్వాసం.. ఈ నెల 22న ముహూర్తం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -06(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ ప్యాక్స్ పీఠం కోసం జరగనున్న అవిశ్వాసంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ నెల 22న జరగే 'అవిశ్వాస తీర్మానం' సమావేశంలోముస్తాబాద్ ప్యాక్స్ భవితవ్యం తేలనుంది. గడిచిన నాలుగు ఏండ్ల తొమ్మిది నెలలు గా సొంత డైరెక్టర్లు నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి ఒక వైపు ఉండగా,. ఇప్పటికే గతం లో పలుమార్లు చైర్ పర్సన్ పై అసంతృప్తిని వెళ్లగక్కుతూ అవిశ్వాసం వైపు ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రతికూల కారణాలు, పెద్దలు చొరవ తీసుకోవడం తో సద్దుమణిగియింది ఇప్పుడు జరిగే .అవిశ్వాస తీర్మానం అంశంలో అధికారులు నిర్వహించే అవిశ్వాసానికి సహకార డైరెక్టర్లు హాజరై తీర్మానాన్ని బలపరుస్తూ చేతులు ఎత్తవలసి ఉంది. మెజారిటీని బట్టి చైర్ పర్సన్ కి డైరెక్టర్ ల విశ్వాసం ఉందా లేదా అనేది అధికారులు తేల్చనున్నారు. చైర్ పర్సన్ పై అవిశ్వాసానికి పావులు కదిపి రాజన్న సిరిసిల్ల సహకార సంఘ అధికారి కార్యాలయంలో నవంబర్ 29వ తేదీన అవిశ్వాస తీర్మాన కాపీని అందజేశారు. స్పందించిన జిల్లా బాధ్యులు తెలంగాణ సహకార చట్టం 1964లో సెక్షన్(34)ఏ, రూలు (24)ఏ అనుసరించి ఈ నెల 22వ తేదీన అవిశ్వాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇందులో డైరెక్టర్ల విశ్వాసాన్ని చైర్ పర్సన్ కోల్పోతే పదవి కోల్పోతారు.అవిశ్వాస గండం నుంచి బయటపడితే మరో రెండునెలలపాటు చైర్ పర్సన్ గా అన్నం రాజేందర్ రెడ్డి కొనసాగుతారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. ఎవరి వాదనలు ఎలా ఉన్నా ముస్తాబాద్ లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ పై ఈ నెల 22న జరిగే అవిశ్వాస కార్యక్రమం తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు ముస్తాబాద్ మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. కేకే మహేందర్ రెడ్డి చొరువ తీసుకోని అవిశ్వాసం లేకుండా చేస్తారని వాదన ఒక వైపు బలంగా వినిపిస్తుంది. మండల కాంగ్రెస్ నాయకులు కూడా దీనిపై దృష్టి సారించి పావులు కదుపుతున్నట్లు సమాచారం. మరో వైపు ఒక వేల అవిశ్వాసం నెగ్గితే కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తూ. ఉన్న ఇద్దరు చేర్మెన్ రేస్ లో ఉన్నారు ఏది ఏమైనా అవిశ్వాసం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది

## నాటు కోళ్ల పెంపకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 నవంబర్ /అక్షరం న్యూస్ : సుజాతనగర్ మండలం రాఘవపురం గ్రామంలో రైతు ఆకుల కృష్ణయ్య ఒకటిన్నర ఎకరాల్లో మామిడి తోట తో పాటు చేపడుతున్న నాటు కోళ్ల పెంపకాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాటు కోళ్ల పెంపకానికి రైతు నిర్మించిన షెడ్డు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది, కోళ్ల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, వాటి ద్వారా వచ్చే ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. కోతులు మరియు పిల్లులు రాకుండా రైతు ఏర్పాటు చేసిన సోలార్ ఫెన్సింగ్ ను, కోడిగుడ్ల పొదుగు చేసే యంత్రాన్ని పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం ఒక పంటపై ఆధారపడకుండా మామిడి తోటలో అంతర పంటగా జామ, బొప్పాయి మరియునాటు కోళ్ల పెంపకం చేపట్టిన రైతు ఆకుల కృష్ణయ్యను అభినందించారు. దీనితోపాటు తేనెటీగల పెంపకం, నీటి కుంట ద్వారా చేపల పెంపకంచేపట్టాలని సూచించారు. మహిళా సమాఖ్య సంఘాలు వీరిని ఆదర్శంగా తీసుకొని నాటు కోళ్ల పెంపకం, బాతుల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం చేపట్టాలన్నారు.

అనంతరం ఆకుల రామకృష్ణ అనే రైతు నాలుగు ఎకరాల పత్తి చేను లో అంతర పంటగా వేసిన మునగ మరియు ఆకుకూరలు ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ రైతులకు మునగ సాగువలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా అధిక లాభాలు అర్ధించవచ్చని రైతులకు తెలిపారు. కేవలం ఒకే పంట పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు చేపట్టవచ్చున్నారు. మహిళా సమైక్యల ద్వారా రైతు కు అనుకూల ధర చెల్లించి మునగాకు సేకరించి మునగాకు పౌడర్ అమ్మడం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.రాఘవపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ బాటిల్ల తో తయారుచేసిన ఆకృతులను చూసి పంచాయతీ సిబ్బందిని అభినందించారు.

అనంతరం సుజాతనగర్ గ్రామంలో మల్లెల వెంకట రామ ప్రసాద్ అనే రైతు నాలుగు ఎకరాల్లో సాగు చేస్తున్న నిమ్మ, ఆపిల్, అవకాడో, బాదం, జామ, ద్రాక్ష, కొబ్బరి, తదితర మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు మల్లెల వెంకట రామ ప్రసాద్ చేసే సాగు శిక్షణ కేంద్రంల ఉందని అభినందించారు. దీనితోపాటు ఔషధ మొక్కల పెంపకం, తేనెటీగల పెంపకం చేపట్టాలని రైతుకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, మహిళా సమాఖ్య సభ్యులు, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 నవంబర్/ అక్షరం న్యూస్ : నాచారం, గుండుగులపల్లి, దమ్మపేట గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ధాన్యం రవాణా విషయంలో లారీల కొరత లేకుండా చూడాలని, ధాన్యం ఎక్కువగా వచ్చే సెంటర్లో ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు చేపట్టాలని సూచించారు. అనంతరం దమ్మపేట మండలం ఆళ్లపల్లి గ్రామంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారుల సమన్వయంతో రాష్ట్ర సరిహద్దుల ద్వారా వరి ధాన్యం అక్రమ రవాణా కాకుండా పటిష్టమైన బందోబస్తు చేపట్టాలని, విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టీఎం సివిల్ సప్లై బాబు, డి సి ఓ ఖుర్షీద్, దమ్మపేట తాసిల్దార్ నవీన్మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన గౌస్ ను సన్మానించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్. 06/ అక్షరం న్యూస్‌బీ సింగరేణి సంస్థలో గత 30 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేసి నేడు పదవి విరమణ చేస్తున్న కొత్తగూడెం ఐఎన్టియూసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ గౌస్ ని టీపీసీసీ సభ్యులు నాగ సీతారాముల , ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శాలువాతో సన్మానించి పూల బొకేతో సత్కరించారు. బుధవారం రుద్రంపూర్ ఆర్సీహెచ్పి కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గౌస్ పదవి విరమణ సన్మాన సభకు హాజరైన సీతారాములు, రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ పని ప్రదేశాల్లో ఆయన పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేస్తు సహచరులతో కలివిడిగా ఉంటు అందరి మన్నలను పొందారని, వారి శేష జీవితం బాగుండాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, కాంగ్రెస్ ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ జయప్రకాశ్, నర్సింహారావు, రామవరం పరిరక్షణ సమితి పాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం లో మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వం.



నవంబర్ 20 లోగా పరిష్కరించకపోతే సమ్మె కి సిద్ధం అవుతాం.

ప్రభుత్వానికి ఎ.జె.రమేష్ హెచ్చరిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 నవంబర్ /అక్షరం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 40 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదని,ఈ మొద్దు నిద్ర వదలకపోతే ఈ నెల 20 తర్వాత ఏ క్షణమైనా సమ్మె లోకి వెళ్తామని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జె.రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని,కార్మికుల పాలిట మరణ శాసనం లా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,ప్రమాద భీమా, ఈ ఎస్ ఐ , పీ ఎఫ్. సౌకర్యాలను కల్పించాలని, కారోబార్,బిల్ కలక్టర్ లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని,విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు పది లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్,సీఐటీయూ ఆధ్వర్యంలో కలక్టరేట్ ధగ్గర ధర్నా చౌక్ లో ఒక రోజు దీక్ష చేసి,కలక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు తోకల నరేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఎ.జె.రమేష్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన నిరవధిక సమ్మె సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని,కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా,నిరవధిక సమ్మె సందర్భంగా కార్మికుల టెంట్ ల దగ్గరకు వచ్చి పై సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలు ఈ కాలంలో పరిష్కరించలేదని అన్నారు.

ముఖ్యమంత్రి మొదలు మంత్రి సీతక్క,కమీషనర్ తదితరులకు గత 11 నెలల కాలం లో పదుల సంఖ్యలో కలిసి వినతి పత్రాలు ఇచ్చామని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఒక రోజు సమ్మె చేశామని,కలక్టరేట్ ల ముందు సుమారు ఆరు సార్లు ధర్నాలు చేశామని,

చివరికి హైద్రాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేశామని అన్నారు.అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు.మంత్రిని కలిసిన ప్రతి సందర్భంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని అన్నారు.కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ప్రభుత్వం తో కీర్తించబడిన గ్రామ పంచాయతీ వర్కర్లకు పేరు మాత్రమే మిగిలిందని అన్నారు.దీక్ష,ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్,సహాయ కార్యదర్శులు కె.సత్య, డి.వీరన్న,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,నిమ్మల మధు,గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు,రామ కృష్ణ,యాకుబ్,సురేష్, వెంకన్న,కళ్యాణ్, విజయ్,రుక్మందరావు,చెన్నకేశవవులు,మనోజ్ రెడ్డి,విజయలక్ష్మి,రేవతి,భవాని తదితరులు నాయకత్వం వహించారు.

## జిల్లా గ్రంధాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 నవంబర్ /అక్షరం న్యూస్: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు,పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల కు కల్పిస్తున్న సౌకర్యాలు,గ్రంథాలయం లో పుస్తకాలు చదువుకోవటానికి గాను శాశ్వత సభ్యత్వం ఎంత, విద్యార్థులకు ఇచ్చే పుస్తకాలను రిజిస్టర్ మైంటైన్ చేస్తున్నారా లేదా తదితర వివరాలను గ్రంథాలయ అధికారిని అడిగి తెలుసుకున్నారు.గ్రంథాలయంలో స్టోర్ రూమ్ లోని పుస్తకాలను పరిశీలించారు. స్టోర్ రూమ్ కురుస్తుందా, మరుగుదొడ్లు, ఫ్యాన్లు లైట్లు ఇతర సౌకర్యాలు ఉన్నాయని ఆరా తీశారు.పుస్తకాలకు ఇన్ వర్డ్ నెంబర్ ఉన్నదా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో ఎంతో విలువైన మరియు పురాతనమైన పుస్తకాలు ఉన్నాయని, వాటిని సరైన పద్ధతిలో భద్రపరచాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలు భద్రపరచడానికి గాను గోడకి అలమారాలు ఏర్పాటు చేయాలని, పుస్తకాలు శుభ్రపరచడానికి వ్యాక్యూమ్ క్లీనర్ లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కొత్తగూడెం తెలంగాణ భవన్ ప్రక్కన నూతనంగా నిర్మించిన గ్రంథాలయభవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పుస్తకాలు చదివేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయంలో పుస్తకాలను పోటీ పరీక్షలు, గ్రంధాలు, నవలలు తదితర వాటిని విభజించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.నూతన గ్రంథాలయంలో మిషన్ భగీరథ అధికారుల ద్వారా పైప్ లైన్ ఏర్పాటు చేసి సంపు ద్వారా తాగునీటి ట్యాంకును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సుదూరం నుండి విద్యార్థులు చదువుకోవడానికి గ్రంథాలయానికి వస్తారని, మహిళా సంఘాల ద్వారా వారికి అందుబాటులో 20 రూపాయలకే భోజనం క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రంథాలయ వార్షికోత్సవల సందర్భంగా విద్యార్థులు మరియు యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాలకు వచ్చి మన పురాతన గ్రంథాలను, పుస్తకాలను చదివి వాటి యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, జిల్లా గ్రంథాలయ అధికారి ఏం నవీన్ కుమార్, లైబ్రేరియన్ శ్రీమతి. జి. మృదులామణి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి



కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది జిల్లా: ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /నవంబర్.06/ అక్షరం న్యూస్‌బీ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంభ సభ్యులకు స్థానిక ఐ.ఎం.ఏ హాల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు, కళ్ళు పరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు మరియు రక్త పరీక్షలు నిర్వహించారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మాట్లాడుతూ పోలీస్ శాఖలో భర్తీ అయినప్పుడు కఠినమైన శిక్షణతో, పూర్తి శారీరక సామర్థ్యంతో, ఆరోగ్యంగా శిక్షణా కేంద్రాల నుండి ప్రజలకు సేవలు అందించడానికి బయటకు రావడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత విధులలో చేరినప్పటి నుండి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, అందుమూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. అందుకే జిల్లాలో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సబ్ డివిజన్ల వారీగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని సూచించారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సబ్ డివిజన్లోని పోలీస్ అధికారులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ, తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, పట్టణంలోని ప్రముఖ వైద్యులయిన నాగరాజు, కృష్ణ ప్రసాద్, రంగారావు, రాజశేఖర్, ప్రవీణ్, బాబూరావు, సీఐలు వెంకటేశ్వర్లు కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఇంద్రశేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, నరసింహారావు, లాల్ బాబు మరియు ఇతర పోలీసులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



జిల్లాలో మొత్తం 2,761 ఏమ్యూనరేషన్ బ్లాక్ లు, ఒక్కో ఇమ్యునరేటర్ కి 150 గృహాలు

సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.06/ అక్షరం న్యూస్‌బీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే లో భాగంగా జిల్లాలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సర్వేను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్యునరేటర్ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు, అనంతరం సర్వే చేసిన ఇంటికి స్టికర్ ను అంటించారు. అనంతరం సర్వేలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై ఎమ్యునరేటర్ కు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని అన్నారు. జిల్లాలో మొత్తం 2761 ఏమ్యూనరేషన్ బ్లాక్ లు ఉన్నాయని, అన్ని బ్లాక్ లకు అమ్యూనరైటర్లను నియమించామన్నారు. ఒక్కో ఇమ్యునరేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. రానున్న మూడు రోజులు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అంటించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని దాని ద్వారా రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు వెనుకబడిన తరగతులు మరియు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం మరియు వాటిని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఎమ్యునరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎంతమంది ఉంటారు, వారి యొక్క ఆదాయ వివరాలు, ఎవరైనా విదేశాలలో ఉన్నారా, ప్రజా ప్రతినిధులుగా ఎవరైనా ఉన్నారా, వారి యొక్క ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలు వంటి 75 ప్రశ్నలకు వివరాలు సేకరిస్తున్నారన్నారు.

## వాహనాలు సాఫీగా వెళ్లడమే టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ లక్ష్యం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 06 : హన్మకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిలోనిటోల్ ప్లాజా వద్ద వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వాహనాలు సాఫీగా వెళ్లడమే టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ లక్ష్యమని యూనియన్ గౌరవ నూతన అధ్యక్షుడు వై కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం కోమల్ల టోల్ ప్లాజా వద్ద పని చేసే ప్రైవేట్ ఉద్యోగులతో కలిసి ఆయన నూతన టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా వై కుమారౌడ్, అధ్యక్షుడిగా సమీర్అలీ, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి గడ్డం కరుణాకర్, సహాయ కార్యదర్శి బండి శ్రవణ్, ఆర్గజింగ్ కార్యదర్శులు ఆకునూరి రాజు, చాతరబోయిన నాగేష్, కోశాధికారి తాళ్లపల్లి ఉదయ్ కుమార్ లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## రోడ్డు ప్రమాదంలో వాకర్ దుర్మరణం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 06 :

రోడ్డు ప్రమాదంలో వాకర్ దుర్మరణం చెందిన సంఘటన హన్మకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిలోని మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..మండల కేంద్రానికి చెందిన చింతకింది ఎల్లయ్య (60) బుధవారం ఉదయం జాతీయ రహదారిలోని సర్వీస్ రోడ్డు గుండా భారత్ గ్యాస్ ఆఫీస్ సమీపంలో వాకింగ్ చేస్తుండగా జనగామ నుంచి హన్మకొండ వైపు వెలుతున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన ఎల్లయ్యను కుటుంబ సభ్యులు 108లో జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న కొద్ది సేపటికే మరణించాడు. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి నరేష్ తెలిపారు.

## అరుదైన వ్యాధి ఇంజెక్షన్ రూ.16 కోట్లు

అమరావతి, నవంబర్ 6 ( అక్షరం న్యూస్

అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి సరైన సమయంలో చికిత్స అందించి వైద్యులు ప్రాణం పోశారు. పశ్చిమ బెంగాల్ చెందిన దిన్ ముహమ్మద్ అనే చిన్నారి గత కొద్ది కాలంగా స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్నాడు. చిన్నారికి ఆరు నెలల వయస్సు ఉన్నప్పుడే అతని చేతులు, కాళ్లు కదపలేకపోవడం తన తల్లి గమనించింది. తల ఎత్తడం, కూర్చోవడం కూడా కాష్టంగా మారింది. దీంతో తల్లిదండ్రులు వైద్యులకు చూపించగా.. 'స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ' వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. అరుదైన ఈ వ్యాధికి రెండేళ్లు నిండకుండా కొన్ని రకాల ఔషధాలు వాడితేనే చికిత్సకు వీలవుతుందని కోల్‌కతా వైద్యులు సూచించారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిన్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే, వారి వద్ద అంత డబ్బు లేకపోవడంతో.. దాతలు, ప్రభుత్వ సాయంతో తాజాగా బాలుడికి ఆ ఇంజక్షన్ ఇచ్చారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్లు కోల్‌కతా వైద్యులు తెలిపారు. ఎస్ఎంఏ.. స్పైనల్ మస్క్యులార్ ఆట్రోఫీ.. ఇదొక నరాల వ్యాధి. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన వ్యాధి. కండరాలు బలహీనంగా ఉండటం, శరీరంలోని ఏదో ఒక అవయవంలో కదలికలు లేకపోవడం దీని ప్రధాన లక్షణం. చికిత్స తీసుకోకుంటే అనారోగ్యం తీవ్రమై మంచానికే పరిమితమవ్వాల్సి ఉంటుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా దక్కవు. అయితే, ఈ వ్యాధికి చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది. ఎస్ఎంఎన్ అనే జన్యువు లోపం వల్ల వస్తుంది. సాధారణంగా పుట్టిన ప్రతి వ్యక్తికి ఎస్ఎంఎన్ అనే జన్యువు ద్వారానే ఎస్ఎంఎన్ ప్రొటీన్ ఉత్పత్తి జరుగుతుంది. ఈ ప్రొటీన్ వల్ల వెన్నెముకలో ఉండే 'ఆంటీరియర్ హాన్' అనే నరాలకు సంబంధించిన కణాలు బలపడుతూ ఉంటాయి. అయితే, ఎస్ఎంఎన్ జన్యులోపం వల్ల సదరు ప్రొటీన్ ఉత్పత్తి అవసరమైనంత మేర జరగదు. దీనివల్ల వ్యాధి పీడితులైన పిల్లల్లో కాళ్లు, చేతులు, నడుము, మెడ భాగంలోని కండరాలు నిర్జీవంగా మారతాయి. ఫలితంగా ఆ పసిబిడ్డలు శాపగ్రస్థమైన బాల్యాన్ని అనుభవిస్తారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిస్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలోనే ఇది అత్యంత ఖరీదైన ఔషధం. ఇది మనదేశంలో దొరకదు. విదేశాల నుంచి తెప్పించుకోవాల్సి ఉంటుంది. అయితే బిడ్డ పుట్టిన రెండేళ్ల లోపే దీన్ని తీసుకోవాలి.ఇది అంత ఈజీగా ఇవ్వరు. మెడికల్ ప్రిస్క్రిప్షన్, లేదా పిల్లల వైద్యుడి నుంచి ఒక లేఖను పంపితే వారు పరిశీలించి ఇంజక్షన్ ఇచ్చేందుకు అనుమతిస్తారు. ఇప్పటికే ఇలాంటి కేసులు మన దేశంలో చాలానే వెలుగు చూశాయి. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విరాళాల ద్వారానే ఆ ఇంజక్షన్ తెప్పించుకుని తమ చిన్నారి ప్రాణాలను కాపాడుకున్నారు.

## ఢిల్లీలో పరిస్థితి దారుణం

### రోజురోజుకూ గాలిలో తగ్గుతున్న నాణ్యత

న్యూఢిల్లీ,నవంబర్ 6 ( అక్షరం న్యూస్

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. రోజురోజుకూ కాలుష్యం తీవ్రమవుతోంది. కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. దేశ రాజధాని నగరంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గాలి నాణ్యత సూచి 358గా నమోదైంది. అలీపూర్‌లో ఏక్యూఐ 372గా, బావన ప్రాంతంలో 412, ద్వారకా సెక్టార్ 8లో 355, ముంద్కాలో 419, నజాఫ్‌గఢ్ ప్రాంతంలో 354, న్యూ మోతి భాగ్‌లో 381, రోహిణిలో 401, పంజాబి బాగ్‌లో 388, ఆర్కేపురంలో 373గా ఏక్యూఐ నమోదైంది. ఆయా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో ఉన్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609